ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -304 పేజీలు - 08 వెల - 06/-
శుక్రవారం 7 ఫిబ్రవరి 2025

# ఏపీ మంత్రులకు ర్యాంకులు...

- మంత్రుల పనితీరు ఆధారంగా ర్యాంకులు
- చంద్రబాబుకు 6వ స్థానం పదో స్థానంలో పవన్‌లోకేశ్ కు 8వ ర్యాంకు
- తొలి స్థానంలో ఫరూఖ్... చివరిస్థానంలో వాసంశెట్టి సుభాష్




అమరావతి,ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్):పనితీరు ఆధారంగా ఏపీ మంత్రులకు ర్యాంకులు ప్రకటించారు. ఫైళ్ల క్లియరెన్స్ ను ప్రధాన ప్రాతిపదికగా తీసుకుని ర్యాంకుల జాబితా రూపొందించారు. ఇందులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు 6వ స్థానం లభించింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 10వ స్థానంలో ఉండగా... విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, హెచ్ఆర్ డీ శాఖల మంత్రి నారా లోకేశ్ 8వ స్థానంలో ఉన్నారు. ఈ మినిస్టర్స్ ర్యాంకింగ్స్ లో రాష్ట్ర న్యాయ శాఖ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ తొలి స్థానంలో నిలిచారు. 2వ స్థానంలో కందుల దుర్గేశ్, 3వ స్థానంలో కొండపల్లి శ్రీనివాస్ ఉన్నారు. మిగతాది 2లో...

# నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు





## సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ భేటీ - 21 అంశాలకు కేబినెట్ ఆమోదం

- రిజిస్ట్రేషన్ల కోసం అడ్వాన్స్ టైమ్ స్లాట్
- ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళా పారిశ్రామికవేత్తలకు
- అండగా నిలిచే పాలసీకి ఆమోదం
- రానున్న విద్యాసంవత్సరంలోనే తల్లికి వందనం
- ఏప్రిల్లో మత్స్యకార భరోసా అందజేత
- మంత్రులకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం

అమరావతి,ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్): నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. నామి నేటెడ్ పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలకు.. 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2019లో చేసిన చట్టాన్ని వెనక్కు తీసుకోవాలని నిర్ణయం చేసింది. గతంలో తీసుకొచ్చిన జీవో నంబర్ 77ను రద్దు చేయనుంది. అదే విధంగా వెనుకబడిన మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రత్యేక రాయితీలు ఇవ్వనుంది. విద్యుత్ సహా పలు విభాగాల్లో పారి శ్రామిక వేత్తలకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ఇవ్వనుంది. ఏపీ నాలెడ్జ్ సొసైటీ కెపాసిటీ బిల్డింగ్ 2025కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.రానున్న రోజుల్లో విద్యుత్ చార్జీలు పెంచ కూడదని, అవకాశం ఉంటే తగ్గించాలని మంత్రులకు సీఎం చెప్పారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలు వేగంగా అమలయ్యేలా చూడాలన్నారు. బడులు తెరిచే నాటికి డీఎస్సీ పోస్టులను మంజూరు చేయాలని ఆదేశించారు. నకిలీ రిజిస్ట్రేషన్లపై పలువురు మంత్రులతో సీఎం సుదీర్ఘంగా చర్చించారు. బోగస్ రిజి స్ట్రేషన్ల కట్టడికి తగిన చర్యలు తీసుకో వాలన్నారు. ఈ సందర్భంగా 21 అంశాలను ఏపీ కేబినెట్ ఆమోదించింది. మిగతాది 2లో...

# కేంద్ర కేబిన్ ముందుకు కొత్త ఆదాయచట్టం

నేటి కేబినేట్ ఆమోదం అనంతరం పార్లమెంట్‌కు


2లో

# అక్రమ వలసదారుల తరలింపు కొత్తేమీ కాదు



అక్రమ వలసదారులను భారత్ కు తిప్పి పంపిన అమెరికా
రాజ్యసభలో ప్రకటన చేసిన కేంద్ర విదేశాంగ మంత్రి: జై శంకర్
2009 నుంచి ఇలాంటి బహిష్కరణలు జరుగుతూనే ఉన్నాయని వెల్లడి

2లో

# ధరల అదుపుకు చర్యలు

- ధరల పర్యవేక్షణ పై ఏపీ మంత్రుల కమిటీ సమావేశం...
- మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన సమావేశం
- హాజరైన ఆర్థిక, వ్యవసాయ, ఆరోగ్య శాఖ మంత్రులు
- మార్కెట్ ధరలు, ద్రవ్యోల్బణం నివారణకు చర్యలపై చర్చ



అమరావతి,ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్): రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ధరల పర్యవేక్షణపై మంత్రుల కమిటీ సమావేశం జరిగింది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మార్కెట్ ధరలపై నిత్యం పర్యవేక్షణ, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు, మిల్లెట్ల (తృణధాన్యాలు) ప్రోత్సాహం, ప్రస్తుత మార్కెట్ లో ధరల పరిస్థితిని సమీక్షించారు. మిగతాది 2లో...

# అమరావతిలో పనులకు అభ్యంతరం లేదన్న కేంద్ర ఎన్నికల సంఘం

**ఏపీలో ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు అమల్లో ఉన్న కోడ్**

**పనులకు అనుమతి కోరుతూ ఈసీకి లేఖ రాసిన సీఆర్డీఏ**

**అనుమతి ఇస్తూ తిరిగి లేఖ రాసిన ఈసీ**



అమరావతి,ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్): ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ఎన్నికల సంఘం తియ్యని కబురు చెప్పింది. అమరావతిలో పనులకు అభ్యంతరం లేదని ఈసీ స్పష్టం చేసింది. ఈ మేరకు టెండర్లు పిలిచేందుకు అనుమతి ఇస్తూ సీఆర్డీఏకి ఈసీ లేఖ రాసింది. ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా సీఆర్డీఏ రాసిన లేఖకు స్పందనగా ఈసీ తాజాగా లేఖ పంపింది. ఫిబ్రవరి 27న రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. కృష్ణా-గుంటూరు, తూర్పుగోదావరి-పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేషన్ స్థానాలకు... విజయనగరం-శ్రీకాకుళం-విశాఖపట్నం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవలే షెడ్యూల్ కూడా విడుదలైంది.

# కష్టాలు వచ్చినప్పుడే ధైర్యంగా ఉండాలి

- కావాలనే వైసీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు
- లిక్కర్ కేసులో మిథున్‌రెడ్డికి ఏం సంబంధం
- విలేకరుల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి జగన్



అమరావతి,ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్): కష్టాలు అందరికీ వస్తాయి, కానీ కష్టాలు తట్టుకుంటేనే ఇంకా రెట్టింపు మంచి రోజులు వస్తాయని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. వైసీపీ రాజ్యసభ సభ్యులు పార్టీని వీడటం సహా.. పార్టీ నేతలు, కార్యకర్తలపై నమోదవుతున్న కేసులపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. తమ పార్టీ నేతలపై చంద్రబాబు సర్కార్ తప్పుడు కేసులు పెడుతోందని ఆరోపించారు. అంతేకాదు.. లిక్కర్ విషయంలో మిథున్ రెడ్డి పేరును తీసుకురావడంపైనా ఆయన తీవ్రంగా స్పందించారు. మిగతాది 2లో...

# మొదటి భర్తతో విడాకులు తీసుకోకున్నా.. రెండో భర్త నుంచి భరణానికి భార్య అర్హురాలే



తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేసిన పిటిషనర్
ఆమెకు అనుకూలంగా తీర్పు చెప్పిన సుప్రీంకోర్టు
సెక్షన్ 125 క్రిమినల్ ప్రొసీజర్ ప్రకారం భరణానికి ఆమె

2లో


2లో

# మైనారిటీ సంక్షేమానికి కేంద్ర నిధులు రాబట్టుకోవాలి

తెలంగాణ నుంచి రావాల్సిన రూ.50 కోట్లు పై దృష్టి సారించాలి
మైనార్టీ సంక్షేమ శాఖ సమీక్షలో అధికారులను ఆదేశించిన మంత్రి ఫరూక్

# మైనారిటీ సంక్షేమానికి కేంద్ర నిధులు రాబట్టుకోవాలి

## తెలంగాణ నుంచి రావాల్సిన రూ.50 కోట్లు పై దృష్టి సారించాలి

## మైనార్టీ సంక్షేమ శాఖ సమీక్షలో అధికారులను ఆదేశించిన మంత్రి ఫరూక్

అమరావతి ఫిబ్రవరి 6 (రిపబ్లిక్ న్యూస్) :
రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి ఉద్దేశించిన ప్రణాళికల అమలుకు కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను రాబట్టుకునేందుకు ఢిల్లీకి వెళ్లి సాధించాలని మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయంలోని తన ఫేషీ లో మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్, కమిషనర్ శ్రీధర్, తదితర అధికారులతో మంత్రి సమీక్ష చేశారు. 2024-2025 బడ్జెట్లో కేటాయించబడిన నిధులను విడుదల చేయించుకోవడంతో పాటు, 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి త్వరలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మైనార్టీ శాఖకు కావాల్సిన ఆర్థిక బడ్జెట్ సంబంధ విషయాలను క్రోడీకరించి పూర్తి నివేదిక రూపకల్పన చేయాలని ఆదేశించారు. సీసీటీవీలు,డ్రోన్లు, తదితర సాంకేతిక పరికరాలను అవసరమున్న చోట వినియోగించాలని సూచించారు. రంజాన్ మాసం సమీపిస్తున్న నేపథ్యంలో మసీదుల నిర్వహణకు ప్రతి నెల రూ.5000 ఆర్థిక సాయం పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గన్నవరం ఎయిర్ పోర్టు నుండి హజ్ కి వెళ్లే యాత్రికులకు రూ. 1 లక్ష ఆర్థిక సాయం పంపిణీకి సంబంధించి గైడ్లెన్స్ తయారు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ కార్యాలయాలు ఈ-ఆఫీస్ వాడాలని, పేపర్ ఫైళ్లను వెనక్కి పంపాలని ఆదేశించారు. రాష్ట్రంలోని దర్గాలు, పెద్దపెద్ద మసీదులు, హాస్టళ్లలో సీసీటీవీ లతో పర్యవేక్షణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మైనార్టీలకు సంబంధించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకి



అందేలా జిల్లాల వారీగా అధికారులు సమీక్షా సమావేశాలు, క్షేత్ర పర్యటనలు చేస్తూ ప్రజా సంబంధాలు కొనసాగించాలని సూచించారు. డీఎస్సీ కోచింగ్, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఐఐటీ, నీట్ పోటీ పరీక్షలకు శిక్షణ, పూర్తయిన పిఎంజేవికే భవనాలకు సిబ్బంది, బడ్జెట్ కేటాయింపు, నంద్యాలలో ఏర్పాటు చేయబోయే స్కిల్ డెవలప్మెంట్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, సిఈడీఎం శాఖ ఏర్పాటు, త్వరలో ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ఖాళీలను ఏపీపీఎస్సీ దృష్టికి తీసుకువెళ్లి నోటిపై అయ్యేలా చర్యలు తీసుకోవడం, ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు, ప్రజలకు సత్వర,ఖచ్చితమైన సమాచారం అందించేందుకు వీలుగా అన్ని చర్యలు చేపట్టాలని, వెబ్సైట్లను అప్డేట్ చేయాలని తదితర అంశాలపై సమీక్షలో అధికార యంత్రాంగంతో మంత్రి ఫరూక్ కూలంకషంగా చర్చించారు.తెలంగాణ నుంచి రావాల్సిన రూ. 50 కోట్లు, ఫైళ్లు,రికార్డులు పొందేందుకు హైదరాబాదుకు వెళ్లి అక్కడి అధికారులతో కలిసి రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు

### హైకోర్టు బెంచి, నల్సార్, ఇంటర్నేషనల్ లా స్కూల్ ఏర్పాటుపై సమీక్ష

కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు, రాజధానిలో నల్సార్ విశ్వవిద్యాలయం, ఇంటర్నేషనల్ లా స్కూల్ ఏర్పాటుకు సంబంధించి అవసరమైన స్థల సేకరణ, నిధుల కేటాయింపులు తదితర అంశాలపై రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్షించారు. గురువారం తన పేషీ కార్యాలయంలో న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, తదితరులతో న్యాయ శాఖకు సంబంధించి పాలనాపరమైన పలు అంశాలపై మంత్రి సమీక్ష చేశారు. హైకోర్టు బెంచి, నల్సార్, ఇంటర్నేషనల్ లా స్కూల్ కు సంబంధించి అన్ని చర్యలు వేగవంతం చేయాలని, అవసరమైతే సమావేశాలు, క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని న్యాయశాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో కొత్త కోర్టుల ఏర్పాటు, కొత్త భవనాల, క్వార్టర్స్ నిర్మాణానికి, వసతుల కల్పన కు అవసరమైన బడ్జెట్ అంచనాలను 2025-2026 బడ్జెట్ లో కేటాయింపుల కోసం నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. న్యాయ సలహా కోసం వచ్చే ఫైళ్లకు సంబంధించి వీలైనంత త్వరగా సలహా ఇవ్వాలని మంత్రి సూచించారు. న్యాయశాఖకు సంబంధించి మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వ పథకాల నుండి అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిధులు రాబట్టేందుకు సిద్ధం కావాలని ఆదేశించారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, స్పెషల్ కోర్టులు, జూనియర్ న్యాయవాదులకు శిక్షణ తో పాటు పలు అంశాలపై మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు.

# నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు

(మొదటి పేజి తరువాయి)
ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆసక్తి కర నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఈఏపి ప్రాజెక్టులు మినహా ఏపి సీఆర్డీఏ చేపట్టే పనులకు టెండ ర్ల పరిమితి పెంపు కోసం నిభందనల సవరణ కోసం కేబినెట్ లో చర్చించారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ఇకపై 34 శాతం రిజర్వేషన్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో బీసీలకు కీలక పదవులు దక్కే అవకాశం ఉంది. మొత్తం 21 అంశాలు ఏజెండాగా ఏపీ కేబినెట్ సమావేశం కొనసాగుతోంది. ఏపీ మంత్రివర్గ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీ ఎస్సి ఎస్టీ, మైనారిటీ లకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 2019 లో చేసిన చట్టాన్ని వెనక్కు తీసుకుంటూ నిర్ణయం తీసుకున్నారు. ఇదే సమయంలో ఆ చట్టంలో లోటుపాట్లు సవరించేలా కొత్తం చట్టం తెచ్చే ప్రతిపాదన పై కేబినెట్ లో చర్చించి ఆమోదం తెలిపారు. టిటిడిలో పోటు లో పని చేసే వర్కర్ లను సూపర్ వైజర్ లుగా అప్గ్రేడ్ చేస్తూ కేబినెట్ లో చర్చించారు. వీరిని సీనియర్ అసిస్టెంట్ కేడర్ కు పదోన్నతి కల్పించే




ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. స్టాంపు లు రిజిస్ట్రేషన్ల శాఖ లో డాక్యుమెంట్ ల రిజిస్ట్రేషన్ కు డైనమిక్ క్యూ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశ పెట్టే ప్రతిపాదన పై కేబినెట్ చర్చించింది. తిరుపతి జిల్లా లోని చెన్నై - బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ లో భూములు కోల్పోయిన వారికి పరిహారం గా ఎకరానికి 8 లక్షల చొప్పున ఇచ్చేందుకు కేబినెట్ లో ప్రతిపాదించారు. భారత్ లో తయారైన విదేశీ మద్యం , బీర్, ఎఫ్ ఎల్ స్పిరిట్ ల పై అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ సవరణ కు కేబినెట్ లో ఆమోదం తెలిపినట్లు సమాచారం. విశాఖ గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో వెయ్యి గజాల వరకు అభ్యంతరం లేని భూముల నిర్మాణానికి క్రమబద్ధీకరణకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. గాజువాకను ప్రత్యేకంగా తీసుకుని ఈ ప్రాంతంలో వెయ్యి గజాల వరకు కూడా సవరణ చేయలని నిర్ణయం తీసుకున్నారు. కొంత కాలంగా చర్చగా ఉన్న పట్టాదారు పుస్తకం విషయంలో కూడా చట్టసవరణకు వచ్చిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. ఏపీ నాలెడ్జ్ సొసైటీ, కెపాసిటీ బిల్డింగ్ 2025కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎమ్ఎస్ఏఈ పాలసీని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు సంబంధించి వారికి మరిన్ని ప్రోత్సహకాలు అందించే విధంగా కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకు న్నారు. పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించడంతో పాటు.. రాష్ట్రంలోని మహిళా పారిశ్రామికవేత్త లను ప్రోత్సహించాలని నిర్ణయించారు. మరోవైపు పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించే అంశం పైన కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. సంక్షేమ పథకాల అమలు.. ఎమ్మెల్సీ ఎన్నికల తో పాటుగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ పైన మంత్రివర్గంలో చర్చించినట్లు తెలుస్తోంది.

# కల్లలవుతున్న యువత డాలర్ కలలు

## ఉపాధి, ఉద్యోగాల వేటలో మోసపోతున్న నేటితరం - కేంద్రం అసమర్ధ విధానాలే దీనికి కారణం

న్యూఢిల్లీ,,ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్):
యువత డాలర్ కలలు కల్లలవుతున్నాయి. అమెరికా వెళ్లి నాలుగు రాళ్లు సంపాదించుకోవాలనుకున్న వారి ఆశలు గల్లంతవుతున్నాయి. దేశంలో ఉద్యోగాలు దొరక్క, ఉపాధి దక్కక విధిలేని పరిస్థితుల్లో లక్షలాది మంది ఉద్యోగాలు, ఉపాధి వెతుక్కుంటూ అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, దుబాయ్, గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. కొందరు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు. అమెరికా లాంటి దేశాల్లో ట్రంప్ లాంటి వారు రావడంతో తట్టుబుట్టా సర్దుకోకుండానే తిరుగు టపా కట్టాల్సి వస్తోంది. ఇలాంటి ఘటనలు కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు. దేశంలో వనరులు ఉన్నా, చేసుకునేందుకు పనివున్నా, అవకాశాలు కల్పించకపోవడం వల్లనే ఈ దర్గతిఏర్పడుతోంది. దీనిపై పార్లమెంటు చర్చించాలి. తాజాగా మరోమారు అమెరికా కలలు కంటూ.. తమ కుటుంబాలకు మంచి జీవితం ఇద్దామనుకొని అక్కడికి వెళ్లిన వారి ఆశలు అడియాశలు లయ్యాయి. భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిపోయింది. ఈక్రమంలో వారి దీనగాథలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను అగ్రరాజ్యం ప్రత్యేక విమానంలో వెనక్కి పంపించింది. మొత్తంగా 104 మంది ఆ విమానంలో స్వదేశానికి చేరుకున్నారు. అక్రమమార్గంలో విదేశాలకు వెళ్లొద్దని కోరుతున్నా ఆవేదన వ్యక్తంచేశారు. భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులతో అమెరికా నుంచి బయలుదేరిన సైనిక విమానం బుధవారం






అమృత్‌సర్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. ఇందులో అమెరికా వెనక్కి పంపిన వారిలో 33 మంది చొప్పున హరియాణా, గుజరాత్‌ల నుంచి, 30 మంది పంజాబ్ నుంచి, ముగ్గురేసి చొప్పున మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్‌ల నుంచి, ఇద్దరు చండీగఢ్ నుంచి ఉన్నారు. అమృత్‌సర్‌కు తీసుకొచ్చిన వారిలో 19 మంది మహిళలు, 13 మంది మైనర్లు ఉన్నారు. అమృత్‌సర్‌కు చేరుకున్న అక్రమ వలసదారులను పోలీసులు తనిఖీ చేసి, వారి వివరాలను పరిశీలించాక ఇళ్లకు పంపారు .దీంతో అమెరికాలో వర్క్ వీసా ఇప్పిస్తానని నమ్మబలికిన ఏజెంట్‌కు రూ.42 లక్షలు ఇచ్చి హర్వీందర్ సింగ్ దారుణంగా మోసపోయాడు. ఆయనది పంజాబ్‌లోని హోషియాపుర్‌కు చెందిన తహ్లీ గ్రామం. తర్వాత వీసా రాలేదని చెప్పడంతో దిల్లీ నుంచి ఖతర్.. అక్కడి నుంచి బ్రెజిల్ వెళ్లి నానాయాతన పడుతూ అమెరికా వెళ్లాడు. ఇప్పుడు ట్రంప్ ఎఫెక్ట్‌తో ఉన్న డబ్బు పోయి, ఎక్కడ మొదలు పెట్టాడో అక్కడికే వచ్చి నిల్చున్నారు. దారాపుర్ గ్రామానికి చెందిన సుఖ్‌పాల్ సింగ్ కూడా ఇలాంటి దుస్థితినే ఎదుర్కొన్నారు. 15 గంటల పాటు సముద్ర ప్రయాణం చేసి, దాదాపు 45 కి.మీ. పర్వతమార్గంలో ముందుకెళ్లారు. 'ఎవరైనా గాయపడితే.. వారి పరిస్థితి అంతే. మిగిలేది మరణమే. దారివెంట ఎన్నో మృతదేహాలను చూశాం. ఇక కొద్దిసేపట్లో మెక్సికో సరిహద్దు దాటి అమెరికాలో అడుగుపెడతామనగా జలంధర్‌కు చెందిన ఓ వ్యక్తి అరెస్టు కావడంతో మా ప్రయణం అంతా వృథా అయింది. దాంతో మమ్మల్ని 14 రోజులపాటు చీకటి గదుల్లో బంధించారు. సూర్యుడు జాడే లేకుండా పోయింది. అక్కడ వేలాది మంది పంజాబీ కుటుంబాలకు చెందిన యువకులు, పిల్లలు కనిపించారు. అందరిదీ ఒక్కటే దుస్థితి. ఇలాంటి దుస్తితి ఎందుకన్నదే ప్రశ్న. మనదేశంలోనే మనం పనిచేసుకునే అవకాశాలు పెరగాలి. అప్పుడే దేశ ఆర్థిక పరిస్థితి కూడా పెరగగలదని ప్రభుత్వం గుర్తించాలి.

# కష్టాలు వచ్చినప్పుడే ధైర్యంగా ఉండాలి

(మొదటి పేజి తరువాయి)
లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్నించారు. మిథున్ రెడ్డి తండ్రి ఏ శాఖ మంత్రి.. ఆయనకు మద్యానికి సంబంధం ఏంటి? అని ప్రశ్నించారు. ఎవరో ఒకరిని ఇరికించడం, కేసు పెట్టడం ద్వారా వైసీపీని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని జగన్ ఆరోపించారు. 'ఎవరైనా డబ్బులు ఎందుకు ఇస్తారు.. మద్యం రేట్లు మేము పెంచామా.. మద్యం బేసిక్ రేట్లు పెంచి.. సరఫరా తగ్గించినందుకు నాకు లంచాలు ఇస్తారా.. రేట్లు పెంచి సరఫరా పెంచిన చంద్రబాబుకు మామూళ్లు ఇస్తారా.. నాలాగా ఎందుకు చంద్రబాబు బటన్ నొక్కలేకపోతున్నారు.. నాకు డబ్బుపై వ్యామోహం లేదు.. అందుకే డీబీటీలో రెండున్నర లక్షల కోట్లు ఇచ్చాం.' అని వైఎస్ జగన్ తాను చేసిన పనులను చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో వైసీపీని వీడుతున్న రాజ్యసభ సభ్యుల అంశాన్ని జగన్ ప్రస్తావించారు. ముఖ్యంగా.. విజయసాయి రెడ్డి అంశాన్ని పేర్కొన్నారు. 'వైసీపీ నుంచి బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలి. ప్రలోభాలకు లొంగో.. భయపడో లేక రాజీపడో అటు పోతే.. విశ్వసనీయత సంగతేంటి.. రాజకీయాల్లో కష్టాలు ఉంటాయి. ఐదేళ్లు కష్టపడితే మన టైమ్ వస్తుంది. విశ్వసనీయత ముఖ్యం. ఇది విజయసాయిరెడ్డికైనా మిగతా వారికైనా వర్తిస్తుంది.' అని జగన్ అన్నారు. ఇక అసెంబ్లీకి రావడంపైనా జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి వస్తే తమకు మాట్లాడే సమయం ఇస్తారా? అని జగన్ ప్రశ్నించారు. అసెంబ్లీలో సీఎంకు ఎంత సమయం ఇస్తారో తమకూ అంతే సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే అసెంబ్లీకి వెళ్లేది లేదని తేల్చి చెప్పారు జగన్. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత జగన్ అసెంబ్లీ ముఖం చేసింది లేదు. వైసీపీ తరఫున 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే గెలుపొందడం.. అసెంబ్లీలో అధికారపక్షాన్ని ఎదుర్కోలేమోననే భయంతో.. జగన్ అసెంబ్లీకి రావడం లేదు. అసెంబ్లీకి రాకుండా ఉండేందుకు.. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతామంటూ మెలిక పెట్టి కూర్చున్నారు జగన్. వాస్తవానికి ఆయన పార్టీ గెలిచిన ఎమ్మెల్యేల లెక్క ప్రచారం అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా రాదు. అయినప్పటికీ తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని జగన్ కోరడం.. రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

## ధరల అదుపుకు చర్యలు

(మొదటి పేజి తరువాయి)
మంత్రుల కమిటీ స్పందిస్తూ... డిసెంబర్ 2024లో ఆంధ్రప్రదేశ్ ద్రవ్యోల్బణం రేటు 4.34% కాగా, జాతీయ సగటు 5.22% కంటే తక్కువగా ఉందని వెల్లడించింది. ప్రభుత్వం 154 మండల కేంద్రాల్లోని సీపీ యాప్ ద్వారా ప్రతీరోజూ ధరల సేకరణ, విశ్లేషణ చేస్తోందని వివరించింది. అదేవిధంగా 151 రైతు బజార్ ధరలను విశ్లేషించడం జరుగుతుందని పేర్కొంది.కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 69 నిత్యావసర సరుకుల ధరలను క్రమం తప్పకుండా పర్యవేక్షించనున్నారు. వీటిలో ధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, మసాలాలు ఉన్నాయి. గత ఏడాదితో పోల్చితే... కందిపప్పు (13%), గ్రౌండ్‌నట్ ఆయిల్ (4%), మిర్చి (27%) ధరలు తగ్గాయి. ఏపీ మిషన్ మిల్లెట్ వంటి పథకాల ద్వారా జొన్నలు, రాగులను ప్రోత్సహించేందుకు నిర్ణయించారు. మిడ్-డే మీల్స్, సంక్షేమ పథకాలలో మిల్లెట్లు చేర్చడం, అదే విధంగా మిల్లెట్ వాడకాన్ని ప్రోత్సహించడంపైనా అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతులకు ధరల సమాచారం ఎప్పటికప్పుడు అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు మంత్రుల కమిటీ పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా రవాణా ఖర్చులు అధికంగా ఉండడం కొన్ని ప్రాంతాల్లో ధరలు పెరగడానికి కారణం కావడంతో... ధరల అదుపుకు తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు మంత్రుల కమిటీ ఆదేశాలు జారీ చేసింది.

## ఏపీ మంత్రులకు ర్యాంకులు...

(మొదటి పేజి తరువాయి)
నాదెండ్ల మనోహర్ 4, డోలా బాలవీరాంజనేయస్వామి 5, సత్యకుమార్ 7, బీసీ జనార్ధన్ రెడ్డి 9, సవిత 11, కొల్లు రవీంద్ర 12, గొట్టిపాటి రవికుమార్ 13, నారాయణ, 14 టీజీ భరత్ 15, ఆనం రామనారాయణరెడ్డి 16, అచ్చెన్నాయుడు 17, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 18, గుమ్మిడి సంధ్యారాణి 19, వంగలపూడి అనిత 20, అనగాని సత్యప్రసాద్ 21, నిమ్మల రామానాయుడు 22, కొలుసు పార్థసారథి 23, పయ్యావుల కేశవ్ 24వ స్థానంలో నిలిచారు. ఇక, ఈ జాబితాలో మంత్రి వాసంశెట్టి సుభాష్ చివరిస్థానంలో ఉన్నారు.

## అక్రమ వలసదారుల తరలింపు కొత్తేమీ కాదు

ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్):
అమెరికా ప్రభుత్వం భారత్ కు అక్రమ వలసదారులను ప్రత్యేక విమానంలో తిప్పి పంపిన నేపథ్యంలో, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జై శంకర్ నేడు రాజ్యసభలో ప్రకటన చేశారు. అక్రమ వలసదారుల తరలింపు అనేది కొత్తేమీ కాదని అన్నారు. చాలా ఏళ్ల నుంచి దేశ బహిష్కరణలు జరుగుతున్నాయని, 2009 నుంచి ఇలాంటి బహిష్కరణలు చూస్తూనే ఉన్నామని తెలిపారు. ఇలాంటి బహిష్కరణల సమయంలో కొందరు ప్రాణాలు కోల్పోతుంటారని వివరించారు. అక్రమ వలసలను అరికట్టేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూనే ఉందని జై శంకర్ స్పష్టం చేశారు. ఒక్క భారత్ అనే కాకుండా... అన్ని దేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోందని వెల్లడించారు. తమ దేశస్థులు చట్టవిరుద్ధంగా విదేశాల్లో ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

## మొదటి భర్తతో విడాకులు తీసుకోకున్నా.. రెండో భర్త నుంచి భరణానికి భార్య అర్హురాలే: సుప్రీంకోర్టు

ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్):
మొదటి భర్తతో చట్టబద్ధంగా విడాకులు తీసుకోకున్నా రెండో భర్త నుంచి భరణం కోరే హక్కు భార్యకు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మొదటి భర్త నుంచి విడాకులు తీసుకోనందున రెండో భర్త నుంచి భరణం కోరే హక్కు ఆమెకు ఉండదంటూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషనర్ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. విచారించిన సర్వోన్నత న్యాయస్థానం ఆమెకు అనుకూలంగా తీర్పు చెప్పింది. మొదటి భర్త నుంచి విడాకులు తీసుకోకుండా వేరుగా ఉంటూ, రెండో వివాహం చేసుకున్న భర్త నుంచి సెక్షన్ 125 క్రిమినల్ ప్రొసీజర్ ప్రకారం పరిహారాన్ని పొందవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది. భరణం అనేది భార్య పొందే ప్రయోజనం కాదని, భర్త నైతికపరమైన, చట్టపరమైన విధి అని స్పష్టం చేసింది.

## కేంద్ర కేబిన్ ముందుకు కొత్త ఆదాయచట్టం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్): ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో త్వరలో కొత్త చట్టం రాబోతోంది. దీనికి సంబంధించిన బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో కేంద్రం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. పాత చట్టంతో పోలిస్తే ఇందులోని నిబంధనలు అందరికీ అర్థమయ్యేలా ఉండబోతున్నాయని ప్రభుత్వవర్గాలు చెబుతున్నాయి. ఈ బిల్లుపై శుక్రవారం కేబినెట్‌లో చర్చించి ఆమోద ముద్ర వేయనున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం, 1961 స్థానంలో కొత్త బిల్లు తీసుకు రానున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల బ్జడెట్‌లో వెల్లడించిన సంగతి తెలిసిందే. కొత్త బిల్లులో ఆదాయపు పన్ను రేట్లు, శ్లాబులు, బ్జడెట్‌లో ప్రతిపాదించిన టీడీఎస్ నిబంధనలు సైతం పొందుపరచనున్నారు. ఈ బిల్లులో సుదీర్ఘ వాక్యాలు ఎక్కడా ఉండబోవని ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్‌కాంత పాండే తెలిపారు. కొత్తగా ఎలాంటి పన్నులు గానీ, అదనపు భారాలు గానీ ఉండబోవన్నారు. కేవలం న్యాయ కోవిదులకే కాకుండా సామాన్యులు సైతం సులువుగా అర్థం చేసుకునే విధంగా ఉండాలన్న సంకల్పంతో ఈ బిల్లును రూపొందిచినట్లు తెలిపారు.

# హెల్మెట్ ధరించడం పై అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ,జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**-ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.**

**- ప్రణాళికా బద్దంగా రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటాం.**

**-రహదారి భద్రత మనందరి భాధ్యత జిల్లా ప్రజలు, మీడియా సహాకరించాలి.**







**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 6 (రిపబ్లిక్ న్యూస్)** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు 2025 లో భాగంగా గురువారం హెల్మెట్ ధరించడం పై జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. హెల్మెట్ పై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

హెల్మెట్ అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు.హెల్మెట్ ధరించి అవగాహన బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ అవగాహన ర్యాలీ జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రారంభమై కంట్రోల్ రూమ్, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్,కలెక్టరేట్ మీదుగా సి. క్యాంపు సెంటర్ వరకు కొనసాగింది. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా మాట్లాడుతూ.జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత పై ప్రజలలో అవగాహన కల్పించేందుకే ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

ప్రతి పౌరుడు తన భద్రతకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నరు. క్షేమంగా వెళుతున్నా అవతలి వ్యక్తులు ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి బైక్ లు నడిపి ఇతరులను రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్నారన్నారు. ఈ ప్రమాదాలలో హెల్మెట్ ధరించకపోవడం వలనే తలకు ఎక్కువగా గాయాలు అయి రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్నారన్నారు. అందరూ ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నారన్నారు. నేషనల్ హైవే అథారిటి, ఆర్ %ఁ% బి శాఖలతో అవసరమైన చోట్ల సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. 6 నెలలలో ప్రణాళిక బద్దంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తామన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ. జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ భాద్యతగా హెల్మెట్ ధరించాలన్నారు. తలకు హెల్మెట్ ధరించడం వలన 90 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చన్నారు. తలకు హెల్మెట్ ధరించకపోవడం వలనే ఎక్కువ శాతం తలకు గాయాలయై రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారన్నారు. ప్రతి ఒక్క ద్వి చక్రవాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఇటీవలే హై కోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు.కర్నూలు పట్టణంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపేవిధంగా గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. తలకు హెల్మెట్ ధరించి ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేవిధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రహదారి భద్రత మనందరి భాధ్యత, జిల్లా ప్రజలు, మీడియా సహాకరించాలన్నారు. నో పార్కింగ్ ప్రదేశాలలో వాహనచోదకులు వాహనాలు నిలపకూడదన్నారు. గత సంవత్సరాలలో కంటే ఈ 2025 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపడతామన్నారు. మరిన్ని బ్లాక్ స్పాట్స్ గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమిషనల్ శాంతకుమారి, సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఆర్డీఓ సందీప్ కుమార్, అడిషనల్ కమాండెంట్ నాగేంద్రరావు, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ , డిఎస్పీలు, సిఐలు , ఆర్ ఐలు, ఆర్ టి ఓ అధికారులు ఎస్సైలు, ఆర్ ఎస్సై లు, ట్రాఫిక్ పోలీసులు, సివిల్ , ఎఆర్ , ఎపిఎస్పీ %ాణ=ఖీ% సిబ్బంది, ఆయా షోరూం సిబ్బంది, డ్రైవింగ్ స్కూళ్ళ సుమారు 700 మంది హెల్మెట్ ర్యాలీ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మహిళాప్రాంగణం,శక్తి సదన్ ను పరిశీలించిను న్యాయమూర్తి





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి06 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి 06-02-2025 ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మహిళాప్రాంగణం శక్తి సదన్ తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ పరిశీలించి రిజిస్టర్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ సదస్సులో అక్కడ ఉన్న వారికి లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. కార్యక్రమంలో ఐ. సి. డి. ఓ. అధికారి జోష్ణ సంబందిత అధికారులు, తదితరులు పాల్గొనారు.

## నూతన కమాండెంట్‌ను కలిసిన నగరపాలక కమిషనర్



**కర్నూలు, ప్రతినిధి ఫిబ్రవరి06 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ కర్నూలు రెండోవ బెటాలియన్ కమాండెంట్‌గా బాధ్యత చేపట్టిన ఎం.దీపిక పాటిల్‌ను నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం పటాలం పరిపాలన విభాగ కార్యాలయంలో కమాండెంట్‌ను కమిషనర్ కలిసి, పుష్పగుచ్చం అందించి శు భాకాంక్షలు తెలిపారు.

## డాక్టర్ ప్రభాకర్ రెడ్డి కి ఘనంగా సన్మానం



**కర్నూల్ లో ప్రతినిధి ఫిబ్రవరి 6 (రిపబ్లిక్ న్యూస్)** ప్రాణాపాయ స్థితిలో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని కార్డియోథోరాసిక్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి క్లిష్టమైన గుండె ఆపరేషన్ చేయడం వలన సంతోషంగా జీవిస్తున్నామని అందువల్లే వారిని ఘనంగా సన్మానించుకుంటున్నామని పలువురు సర్జరీ చేయించుకున్న రోగులు గురువారం కర్నూలు నగరం లోని బిర్లా కాంపౌండ్ యందలి కృష్ణకాంత్ ప్లాజాలోని డా. బ్రహ్మారెడ్డి సమావేశం మందిరం యందు కార్డియోథోరాసిక్ సర్జన్ డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఒంటరిగా వచ్చాం ఒంటరిగానే పోతామని వెంట తీసుకుపోయేదేమీ లేదని ప్రతి మనిషికి జీవించే హక్కు ఉందని క్లిష్టమైన గుండె సమస్యలతో మరణం సంభవించే పరిస్థితులు ఏర్పడినప్పుడు జీవన హక్కును కాపాడే బాధ్యత తీసుకుని ఒక ప్రభుత్వ డాక్టర్ దాదాపు వెయ్యి కి పైగా గుండె ఆపరేషన్ లు చేశానని ఎంతో తృప్తి గా ఉందని నేడు ఆ సేవల వల్ల సంతోషంగా జీవనం సాగిస్తున్న తనకు సన్మానం చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అని తెలిపారు. ఇష్టమైన ఆపరేషన్లు విజయ వంతంగా నిర్వహించడం అనే కిక్కు వేరే వుంటుంది . డాక్టర్ తెలుస్తుందని అన్నారు. కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో కార్పొరేట్ హాస్పిటల్ కు దీటుగా కార్డియోథోరాసిక్ విభాగాన్ని తీర్చిదిద్దామని అది నేడు వందల మందికి ప్రాణదానం చేస్తుందని తెలిపారు. తాను నిర్వహించిన క్లిష్టమైన సర్జరీల్లో తనకు ఎంతో సపోర్టుగా నిలిచిన అసిస్టెంట్లను నర్సింగ్ సిబ్బందిని వారి సేవలు ఎంతో గొప్పవని ఎంతో గొప్పగా సేవలు అందిస్తున్నారు అని కొనియాడారు. డాక్టర్ వి. బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్లు చేయడం ఒక కళయని అందులో స్వతహాగా ఆసక్తి ఉన్నవారే క్లిష్టమైన ఆపరేషన్లను చాలెంజ్ గా తీసుకుంటారని అందులో డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డి ప్రముఖులని వారి ద్వారా కొన్ని వేల గుండె ఆపరేషన్లు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందడం అన్నది ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. నరసరావుపేట కు చెందిన నరసింహా రెడ్డి,కర్నూలు కు చెందిన విశ్వేశ్వరయ్య, శంకర్రావు కుటుంబ సభ్యులు బ్రేక్ ఇన్స్పెక్టర్ క్రాంతి తదితరులు మాట్లాడుతూ గుండె జబ్బులతో క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న మాకు డాక్టర్ ప్రభాకర్ రెడ్డి గారి సర్జరీ వల్ల పునర్జన్మ లభించినట్లు అయిందని నేడు సంతోషంగా జీవిస్తున్నామని ప్రభుత్వాసుపత్రిలో కూడా ఇలాంటి సేవలు దొరకడం అన్నది నిజంగా సంతోషంగా ఉందని అందుకే వారిని ఘనంగా సన్మానించుకుంటున్నామని వారు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేట్ విత్ గ్రీన్ సొసైటీ అధ్యక్షులు అద్వకేట్ శ్రీరాములు, హంద్రీ పరిరక్షణ సమితి నాయకులు రామకృష్ణారెడ్డి, డాక్టర్ ఇస్మాయిల్, ప్రతాప్ రెడ్డి, కవి ఎలమర్తి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.









# హొటళ్లపై విజిలెన్స్ దాడులు








**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు నగరంలోని, నంద్యాల చెక్ పోస్ట్ సమీపంలో గల ఏబీ చాయ్ కేంద్రంపై గురువారం ఫుడ్ కల్తీ నియంత్రణ, విజిలెన్స్ అధికారుల దాడులు నిర్వహించారు. కల్తీగా ఉత్పత్తి అయిన పాలు, నెయ్యి విక్రయిస్తున్నారన్న సమాచారంతో విజిలెన్స్, ఆహార నియంత్రణ శాఖ అధికారులు కలిసికట్టుగా ఈ దాడులు నిర్వహించారు.దాడుల్లో ఎటువంటి లేబుళ్లు లేకుండా ప్లాస్టిక్ కవర్ లో ప్యాకింగ్ చేసిన పాల ప్యాకెట్లు, నెయ్యి ప్యాకెట్లను సీజ్ చేశారు. నెయ్యి ప్యాకెట్లపై లేబుల్ ఉన్నప్పటికీ.. వాటీని విడిచేసి రూ.700 ఉన్న వాటిని, వెయ్యి రూపాయలకు విక్రయిస్తున్నట్లు అధికారుల దాడుల్లో వెలుగు చూసింది. ఇలా చేయడం ఆహార కల్తీ నియంత్రణ చట్టం మేరకు విరుద్ధం. దీంతో సంబంధిత దుకాణదారుని లైసెన్సులను అధికారులు పరిశీలించారు.ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న పాలు, నెయ్యి ప్యాకెట్లను హైదరాబాదులోని ల్యాబ్ కు పంపించినట్లు వెల్లడించారు. అక్కడి నుంచి ల్యాబ్ రిపోర్టులు వచ్చిన అనంతరం వాటిలో కల్తీ జరిగిందా లేదా అన్న వాటిని నిర్ధారించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడుల్లో ఆహార కల్తీ నిరోధక శాఖ ఉన్నత స్థాయి అధికారి కూర్మా నాయక్, విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారి సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం ను సందర్శించిన న్యాయమూర్తి






**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 0 6 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు గురువారం కర్నూలు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు గల జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం ను కర్నూలు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మరియు డి.ఎం.%ఁ% హెచ్.ఓ., శాంతికళ సందర్శిచారు. అక్కడ ఉన్న డాక్టర్ సైలేశ్ కుమార్, మేనేజర్ షేక్ ఇర్ఫాన్ లు జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం లో 0 నుంచి 18 వయస్సు గల పిల్లలకు అందించే వైద్య సదుపాయాల గురించి వివరించారు. కేంద్రం నందు పుట్టుకతో లోపం గల చిన్నారులకు చెవి, కంటి, విటమిన్, మానసిక లోపం గల పిల్లలకు శిక్షణ పొందిన వైద్యుల చే ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ వారు ఇంటింటి సర్వే నిర్వహించడానికి న్యాయవాదులు, పారా లీగల్ వలుంటీర్లు, ఆశ వర్కర్ ర్లు , ఎ.ఎన్.ఎం.,లు, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లచే టీమ్లను ఏర్పాటుచేసి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల లో సోమవారం అనగా ఫిబ్రవరి 10 నుండి 24 తేదీ వరకు విభిన్న సామర్థ్యం గల పిల్లలు మరియు చిన్న వయస్సులోనే ఆరోగ్య లోపాలు గల పిల్లలను గుర్తించి వారికి బాలల సత్వర చికిత్స కేంద్రం ద్వారా చికిత్సలు చేపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కరుణ జ్యోతి, ప్యారా లీగల్ వాలంటీర్స్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, సుధ,హేమంత్,చైల్డ్ వెల్ఫేర్ ఆఫీస్ అధికారులు జోష్ణ,లక్ష్మి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తాగుబోతులకు వరం కల్పించిన నేషనల్ హైవే అధికారులు






**పాణ్యం,ఫిబ్రవరి 0 6 (రిపబ్లిక్ న్యూస్):** పాణ్యం. మండలంలోని నా రూటే సపరేటు అంటున్న ఆద్య వైన్స్ కొన్ని రోజులుగా జాతీయ రహదారి ఎన్ హెచ్ 40 తారు రోడ్డు పై గుంతలు పడినచోట ఒక లేయర్ తారు రోడ్డుని వేయడం జరిగింది.రోడ్ సేఫ్టీ అధికారులు మాత్రం ఆద్య వైన్స్ వైపుకు రోడ్డు వేయడం జరిగింది.ప్రజలు, ప్రజాసంఘాలు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఎన్నో రోజులుగా రోడ్డు నుండి తీసివేయబడ్డ వేస్ట్ మెటీరియల్ తారును స్థానిక మోడల్ స్కూల్ వద్ద వేయమని రోడ్డు వారిని ప్రజాసంఘాలు పలుమార్లు అడుగగా వారు నిరకరించారు. ఈతారు వేస్టేజ్ ను, జాతీయ రహదారికి ఇరువైపులా బరంగా వినియోగించుకుంటారని ప్రజా సంఘాల నాయకులకు తెలపడం జరిగింది కానీ అమాత్యులు చెప్పడం వలన ఆధ్యా వైన్స్ వైపుకు దారి మళ్ళించడం జరిగింది. ఏదేమైనా తాగుడు బోతులకు వరంగా మారిన తారు రోడ్డు

# నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో విద్యార్థుల స్పూర్తిదాయక కార్యక్రమాలు

**పాణ్యం,ఫిబ్రవరి 0 6 (రిపబ్లిక్ న్యూస్):** మండలంలోని నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర డైరెక్టర్ స్రవంతి ఆదేశాల మేరకు, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర గ్రీన్ కోర్ ,జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. దీనిలో భాగంగా పురాతన ఆలయాలను పరిరక్షించడంలో భాగంగా పాణ్యం లోని పాణికేశ్వర దేవాలయంలో ఆలయ పరిసరాలను పర్యావరణ క్లబ్ విద్యార్థులు ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో శ్రమదానం చేసి శుభ్రపరిచారు.

**ఆలయ పరిసరాల శుద్ధికి కంకణం**

పాణ్యం మండలంలోని పురాతన దేవాలయం పాణికేశ్వర స్వామి ఆలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే సత్సంకల్పంతో 150 మంది ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు గిరిజన పాఠశాల విద్యార్థులు విజయానికేతన్ పాఠశాల విద్యార్థులు కలిసి దాదాపు 150 విద్యార్థులు శ్రమదానానికి కదిలిరావడం అభినందనీయం. ఎన్జీసీ క్లబ్, నేషనల్ గ్రీన్ కోర్ విద్యార్థులు తమ తోటి విద్యార్థులతో కలిసి ఆలయ పరిసరాలను శుభ్రం చేసి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడ్డారు.ముళ్ళ కంపలు, చెత్తాచెదారంతో నిండి ఉన్న ఆలయ ప్రాంగణాన్ని విద్యార్థులు తమ శ్రమతో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి మండల విద్యాశాఖ అధికారులు కోటయ్య సుబ్రహ్మణ్యం లు పాల్గొని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.



అంతే కాకుండా, పురాతన దేవాలయాలను శుభ్రం చేయడం ద్వారా విద్యార్థులు సమాజ సేవలో కూడా పాల్గొనాలని ఆయన అన్నారు.పర్యావరణ పరిరక్షణలో మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ఉద్బోధించారు. విద్యార్థుల ద్వారానే ఇది సాధ్యమవుతుందని, నేటి బాలులే రేపటి పౌరులని, వారు సమాజ సేవ చేయాలనే తలంపుతో ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మన దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి, ఆలయ కార్యనిర్వాహణాధికారి సువర్ణ , రాయలసీమ ప్రాంతీయ పర్యావరణ సమన్వయకర్త కుమార్ బాబు, జిల్లా పర్యావరణ సమన్వయకర్త చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి సుందర్ రావు , దీక్ష కోఆర్డినేటర్ నాగేంద్ర కుమార్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత మేడం విజయానికేతన్ కరస్పాండెంట్ విజయకుమార్ క్లస్టర్ కోఆర్డినేటర్ బాపూజీ నాయక



శేష పని, శ్రీనివాసులు సుబ్బారెడ్డి రాం పక్కిర్ రెడ్డి మానవతా కమిటీ సభ్యులు గోపి కృష్ణారెడ్డి కరుణాకర్ రెడ్డి రమణ హైందవ కమిటీ సభ్యులురామభద్రా మద్దయ్య శ్రీకాంతు విధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అంతే కాకుండా, విజయానికేతన్ కరస్పాండెంట్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ట్రైబల్ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాణ్యం విద్యార్థుల ఈ స్ఫూర్తిదాయక సేవ ప్రతి ఒక్కరికి ఆదర్శం. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమైనది. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని, తద్వారా మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఆశిద్దాం.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వయం ఉపాధి

# పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం...,

**సత్రం రామకృష్ణుడు**
**కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ**
**బీసీ విభాగం అధ్యక్షులు.**

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్) ఏపీలో బీసీ , ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ మరియు బ్రాహ్మణ కులములకు తీపి వార్త.

2024-25 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బి.సి. కార్పోరేషన్, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ మరియు బ్రాహ్మణ కార్పోరేషన్లకు సంబంధించిన లబ్ధిదారులకు బిసి కార్పోరేషన్ ద్వారా వివిధ పథకముల ద్వారా సబ్సిడీ మంజూరు చేయుటకు దరఖాస్తుదారులు %ఆ్రా-ాదీవీమీ% ద్వారా పేరును ఆన్లైన్ లో నమోదు చేసుకొనుటకు చివరి తేదీ రేపే 07.02.2025 అవకాశం కల్పించబడినది.



**వివరాలు :**

బీసీ కార్పోరేషన్
ఇబిసి కార్పోరేషన్
కమ్మ కార్పోరేషన్
రెడ్డి కార్పోరేషన్
ఆర్య వైశ్య కార్పోరేషన్
క్షత్రియ కార్పోరేషన్
బ్రాహ్మణ కార్పోరేషన్

**ఎవరెవరు నమోదు చేసుకోవాలి**

బిసిలందరూ దరఖాస్తు చేసుకొనవచ్చును.అలాగే ఇబిసి కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, కమ్మ కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, రెడ్డి కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, ఆర్య వైశ్య కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, క్షత్రియ కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, బ్రాహ్మణ కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ

బీసీ కార్పోరేషన్, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ మరియు బ్రాహ్మణ కార్పోరేషన్ల ద్వారా సబ్సిడీ ఋణముల మంజూరుకు నియమ నిబంధనలు

అన్ని వనరులు కలుపుకుని పట్టణ ప్రాంతము వారి ఆదాయము రూ.1,03,000/- మరియు గ్రామీణ ప్రాంతము వారి ఆదాయము రూ.81,000/- లేదా అంతకంటే తక్కువగా ఉండవలెను.

21 నుండి 60 సం. ల మధ్య వయసు గలవారు అర్హులు.

తెల్ల రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం మరియు ఆదార్ కార్డు తప్పనిసరిగా కలిగి యుండవలెను.

ఒక కుటుంబము యొక్క తెల్ల రేషన్ కార్డు నందు ఒక్కరు మాత్రమే లబ్ది పొందుటకు అర్హులు.

వ్యవసాయ సంబంధ కార్యక్రమాలు, పరిశ్రమలు, చిన్న తరహా వ్యాపారము, సేవలు, రవాణా విభాగము వంటి సెక్టార్లకు సంబందించిన యూనిట్లకు సబ్సిడీ మంజూరు చేయబడును. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు తిరుపాల్ బాబు పాల్గొన్నారు

పైన తెలిపిన విధంగా అర్హతలు కలిగిన వారు htpps://apobmms.dev.nidhi.apcfss.in/ వెబ్సైటు (ఆన్లైన్ ) నందు చివరి తేదీ రేపే 7-02-2025 లోగా పేర్లను AP-OBMSS వెబ్సైటు నందు నమోదు చేసుకోవాలి.

# బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి తమ హక్కులను సాధించుకోవాలి..

**ఎం.పి బస్తిపాటి నాగరాజు**







**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 0 6 (రిపబ్లిక్ న్యూస్):** బీసీలందరూ కలిసికట్టుగా ఏకతాటిపైకి వచ్చి తమ హక్కులను సాధించుకోవాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పిలుపునిచ్చారు. పార్లమెంటులో బీ.సీ బిల్లు పెట్టడంతో పాటు కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఢిల్లీలో జాతీయ బీ.సీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఓబీసీ జాతీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ దేశంలో బీసీ జనాభా గణనీయంగా పెరుగుతుందని, జనాభా అనుగుణంగా బీసీలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు.బీసీల హక్కుల కోసం ఆర్.కృష్ణయ్య అలుపెరగని పోరాటం చేస్తున్నారని, ఆయన పోరాట ఫలితంగానే నేడు ఎంతో మంది బీసీలు ప్రజా ప్రతినిధులు కొనసాగుతున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాలకు చెందిన ఎం.పీలు, ప్రజాప్రతినిధులు, మరియు బీ.సీ సంఘం నాయకులు పాల్గొన్నారు..

## వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా పాణ్యం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ పంచాయతీరాజ్ అధ్యక్షులు నియమితులైన రంగనాథ్ గౌడ్



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 0 6 (రిపబ్లిక్ న్యూస్):** ఈరోజు నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు.. అనంతరం మాట్లాడుతూ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు పదవులు వస్తాయి.. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాటసాని రాంభూపాల్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి ,చంద్ర శేఖర్ రెడ్డి,ఓం శాంతి అన్నయ్య రాధ కృష్ణ, రొద్దిపల్లె రాజేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ వేలం ప్రకటన

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 6 (రిపబ్లిక్ న్యూస్): బహిరంగ వేలం ప్రకటన చేయడం ఏమనగా, పై అధికారుల ఉత్తర్వులకు లోబడి ఉపకమీషనరు వారి కార్యాలయం, దేవదాయ శాఖ, కృష్ణా నగర్, కర్నూలు కార్యాలయం నందు ఉపయోగములో లేని మరియు పాడైపోయిన సామాగ్రిని చెక్క, ఇనుము, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వస్తువులు బహిరంగ వేలం నందు అమ్మకమునకు తేది :10-2-2025 న సదరు కార్యాలయ ఆవరణలో వేలము నిర్వహించడం జరుగును. కావున ఆసక్తి గల వారు ఈ బహిరంగ వేలములో పాల్గొనగలరు. ఇతర వివరములకు సంబందిత ఆఫీసు నందు సంప్రదించగలరు. ఫోన్ నెం.08518-230166. పి .గురు ప్రసాద్ఉపకమీషనరు,దేవదాయ శాఖ, కర్నూలు.

## కర్నూల్ పట్టణంలో మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్ స్కానింగ్ కేంద్రాలు ఆకస్మికంగా తనిఖీ: డి ఎం హెచ్ ఓ

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 06(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు పట్టణం లోని ఆద్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు K K పాలి క్లినిక్ నందలి స్కానింగ్ కేంద్రాలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ . శాంతికళ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రం నందలి రికార్డ్స్ మరియు రిపోర్ట్స్ పరిశీలించడం జరిగిదని తెలిపారు . జిల్లా లోని స్కానింగ్ కేంద్రాల వారు రికార్డ్స్ మరియు రిపోర్ట్స్ నిబందనల ప్రకారం నిర్వహించాలని మరియు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని అట్లు లేని యడల PC & PNDT చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో DEMO శ్రీనివాసులు శెట్టి ,మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత తదితరులు పాల్గొన్నారు.




## డిగ్రీ బి.ఈడి.స్పెషల్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

**ఆచార్య ఎన్.టి.కె.నాయక్,వర్సిటీ వైస్ ఛాన్సులర్**



**ఎడ్యుకేషన్ :కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 6 (రిపబ్లిక్ న్యూస్)** :రాయలసీమ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న కళాశాలల్లో డిగ్రీ బి.ఈడి స్పెషల్ సప్లిమెంటరీ పరీక్షలు గురువారం ప్రారంభమైనట్లు వర్సిటీ వైస్ ఛాన్సులర్ ఆచార్య ఎన్.టి.కె.నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షలకుకర్నూలు, నంద్యాల జిల్లాలో డిగ్రీ పరీక్షలకు 11, బి.ఈడి పరీక్షలకు 8పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు ఆయన వివరించారు. ఎటువంటి లోటుపాట్లకు ఆస్కారంలేకుండా పరీక్షలు నిర్వహించాల్సిందిగా ఆయా కేంద్రాల చీఫ్ సూపరింటెండ్లకు ఆయన సూచించారు.స్పెషల్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్న విధానాన్ని నగరంలోని శంకరాస్ డిగ్రీ కాలేజిలో పరీక్షలు జరుగుతున్న విధానాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# తలసేమియా బాధితుల కోసం 15న మ్యూజికల్ నైట్




అమరావతి,ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్): తలసేమియా బాధితుల సహాయం కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఈ నెల 15న విజయవాడలో మ్యూజికల్ నైట్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమాల వివరాలను నారా భువనేశ్వరి, తమన్ మీడియాకు వివరించారు. విజయవాడలో జరగనున్న మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరుకానున్నారు ఈ షో తాను చేయడం చాలా సంతోషంగా ఉందని మ్యూజిక్ డైరెక్టర్ తమన్ అన్నారు. నారా భువనేశ్వరి ఈ కార్యక్రమం చేయాలి అని తనను అడిగారని.. తలసేమియా భాదితులకు సహాయం కోసం అని చెప్పగానే తాను వెంటనే ఈ కార్యక్రమంకి వస్తా అని చెప్పానన్నారు. నారా భువనేశ్వరి తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద కార్యక్రమం తనకు అప్పగించారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రం కోసం పగలు రాత్రి పని చేస్తున్నారని, ఈ షో ద్వారా వచ్చే ప్రతి రూపాయి తలసేమియా భాదితులకు వెళ్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఆధ్వర్యంలో ఈనెల 15 న విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో యుఫోరియా మ్యూజికల్ నైట్ జరుగుతుందని నారా భువనేశ్వరి తెలిపారు. తలసేమియా బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుక నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హాజరవుతున్నారని చెప్పారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అని ఎన్టీఆర్ నమ్మారని, ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ ట్రస్టు ఏర్పాటు జరిగిందని ఆమె అన్నారు. రక్తదానం చాలా మంది జీవితాలను నిలబెడుతుందని.. రక్తదానం కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని ఆమె పిలుపిచ్చారు. తలసేమియా బాధితులు శ్వాస తీసుకోడానికి కూడా ఇబ్బంది పడతారని నారా భువనేశ్వరి అన్నారు. వారి కోసమే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆమె మరొకసారి స్పష్టం చేశారు.

.........................................................................

# ఏపీలో కోళ్లలో ప్రబలుతున్న వింత వ్యాధి



అమరావతి,ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్): తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని కోళ్లలో ప్రస్తుతం ఒక వింత వ్యాధి వ్యాపిస్తోంది. దాదాపు 4 లక్షల కోళ్లు ప్రభావితమయ్యాయి. సమాచారం అందుకున్న పశువైద్య శాఖ అధికారులు కోళ్ల ఫారాలలో తనిఖీలు నిర్వహించారు. కోళ్ల నుండి రక్త నమూనాలను సేకరించి విజయవాడ, భోపాల్‌లోని పరీక్షా కేంద్రాలకు పంపారు. గత మూడు వారాల్లో, ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి ప్రాంతంలో తెలియని వైరస్ కారణంగా లక్షకు పైగా కోళ్లు చనిపోయాయి. మరణానికి ఖచ్చితమైన కారణం ఇంకా తెలియలేదు. అధికారులు ఇది వైరస్ అయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. టీకాలు లేకపోవడం, సరైన నిర్వహణ లేకపోవడం వల్లే ఈ మరణాలు సంభవించి ఉండవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. గుడ్లు పెట్టిన నిమిషాల్లోనే కొన్ని కోళ్లు చనిపోయాయని రైతులు తెలిపారు. ఈ వైరస్ ఇతర కోళ్లలో వేగంగా వ్యాపించి, కోళ్ల పెంపకందారులకు పెద్ద నష్టాన్ని కలిగించింది. ఈ విషయంపై ఏలూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ టి. గోవింద రాజు మాట్లాడుతూ, గత మూడు వారాలలో ఒకే ప్రాంతంలో 35,000 కోళ్లు చనిపోయాయన్నారు. చనిపోయిన కోళ్లను సురక్షితంగా పూడ్చిపెట్టడానికి పశువైద్య అధికారులను వెంటనే పంపించినట్లు తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లోని నివాసితులు కోళ్ల మాంసం తినకూడదని సూచించారు.

# క్రీడాకారులకు ప్రోత్సాహకాలు విడుదల

## నగదు ప్రోత్సాహకాలు ప్రకటించిన ఏపి ప్రభుత్వం

## శాప్ చైర్మన్ రవి నాయుడు వెల్లడి



అమరావతి,ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్):

ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డితోపాటు శాప్ చైర్మన్ రవినాయుడు విజ్ఞప్తితో క్రీడా ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. క్రీడాకారులకు ప్రోత్సహకాలు విడుదల చేయడంపై శాప్ చైర్మన్ రవి నాయుడు గురువారం అమరావతిలో విలేకర్లతో మాట్లాడుతూ.. గత వైసీపీ పాలనలో రూ.11,68,62,288 క్రీడా ప్రోత్సాహకాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ ప్రోత్సాహకాలు అందక దాదాపు 224 మంది రాష్ట్రంలోని క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. 189 మంది క్రీడాకారులకు రూ.7,96,62,289 నగదును కూటమి ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసిందన్నారు. క్రీడాకారులకు ప్రోత్సహకాలు విడుదల చేయడంతో సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేష్‌కు శాప్ చైర్మన్ రవినాయుడు కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు..ప్రోత్సహకాలు విడుదల చేయడంపై క్రీడాకారులతో పాటు క్రీడా సంఘాలు సైతం హర్షం వ్యక్తం చేశాయి. రాష్ట్రంలోని క్రీడాకారుల సమస్యలను ఇటీవల సీఎం చంద్రబాబు దృష్టికి రవి నాయుడు తీసుకు వెళ్లిన విషయం విదితమే. గత వైసీపీ ప్రభుత్వంలో క్రీడాకారులకు ఎటువంటి ప్రోత్సహకాలు అందజేయలేదు. దీంతో వందలాది మంది క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ?న్నారు. ఇక ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఆడుదాం ఆంధ్ర పేరుతో అట్టహాసంగా క్రీడలను ఏర్పాటు చేశారు. క్రీడాకారుల కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అందుకోసం భారీగా నిధులు సైతం కేటాయించారు. కానీ ఇది సైతం అంతగా సక్సెస్ కాలేదు. అంతేకాదు.. ఇందులో భారీ కుంభకోణం చోటు చేసుకుందంటూ ఆరోపణలు సైతం వెల్లువెత్తిన సంగతి తెలిసిందే.

### ఈనెల 23న కర్నూలులో జరిగే రాయలసీమ మాలల యుద్ధ గర్జన మహాసభను

# పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి

**:-కలబండి.అంకన్న (మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు).**



**పాములపాడు ఫిబ్రవరి 6 (రిపబ్లిక్ న్యూస్):-** మండల కేంద్రమైన పాములపాడులోని, కమ్యూనిటీ హాల్ దగ్గర ఈనెల 23న కర్నూలులో జరిగే రాయలసీమ మాలల యుద్ధ గర్జన మహాసభను పెద్ద సంఖ్యలో మాలలు పాల్గొని,విజయవంతం చేయాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, కెవిపిఎస్ మండల కార్యదర్శి మేకల.రాజు, మాల మహానాడు నాయకులు కే.బాలస్వామి, బి.తిమ్మయ్య, కే.శేఖర్,ఏం.రాజు, ఏసన్న,తదితరు నాయకులు కరపత్రాలను విడుదల చేయడంజరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే. అంకన్న, తదితర నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కర్నూలు పట్టణంలోని, ఎస్ టి బి సి కాలేజీ గ్రౌండ్ లో ఈనెల 23వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు హలో మాల చలో కర్నూలు నినాదంతో మాలల యుద్ధగర్జన మహాసభకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఉన్న మాల ప్రజలు, మేధావులు, కళాకారులు, ఉద్యమ నేతలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని, సత్తా చూపాలని పిలుపునిచ్చారు నా దేశ సమస్యలకు, నా జాతి సమస్యలకు మధ్య సంఘర్షణ వస్తే ముందు నా జాతికి ప్రాముఖ్యత ఇస్తానని, నేను నా దేశం ఈ రెండింటిలో నా దేశమే నాకు ముఖ్యమైనది అని ఆనాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారన్నారు. స్వాతంత్రం రాక పూర్వం నుండి మా ఘనమైన చరిత్ర ఉందని, మాల జాతి రక్తసంబంధికులందరికీ ఉద్యమ జై భీమ్ లతో పేరుపేరునా ఆహ్వానం పలుకుతున్నామన్నారు. ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు రవి, యాకోబు, సిద్దయ్య, రాజశేఖర్, ఇస్కాల ఎం.జాన్ బాబు, డక్కా. శ్రీకాంత్, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# కులాయినీటి పాత పైప్ లైన్ తొలగించి, కొత్త పైపులైనుకు శ్రీకారం చుట్టిన మిట్టకందాల గ్రామ సర్పంచ్ చింతల.నారాయణ







**పాములపాడు ఫిబ్రవరి 6 (రిపబ్లిక్ న్యూస్):-** ణనంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో 200 మీటర్ల మంచి నీటి పైప్ లైన్ చిలింపట్టి లిక్ కావడంతో గ్రామ సర్పంచ్ చింతల.నారాయణ పాత పైప్ లైన్ జెసిపి సహాయంతో తొలగించి, కొత్త పైపులైన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా మిట్టకందాల గ్రామ సర్పంచ్ చింతల. నారాయణ మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో గ్రామ ప్రజలకు నీటి సమస్య కారణంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో కొత్త పైప్ లైన్ వేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కారం చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు చింతల. కుమార్ స్వామి, వాటర్ మ్యాన్ ఆంజనేయులు, తదితర గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయలసీమకు అన్యాయం జరిగితే సహించను

## రాయలసీమ రాష్ట్ర ఉద్యమ నాయకులు కొత్తూరు సత్యం




**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్)** రాయలసీమ ప్రాంతానికి రావాల్సిన నీటి వాటా లో %+దీ% అన్యాయం జరిగితే సహించేది లేదని రాయలసీమ రాష్ట్ర ఉద్యమ నాయకులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా హెచ్చరించారు. గురువారం ఉదయం ఆయన కలెక్టరేట్లోని మీడియా పాయింట్ వద్ద ఆయనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ తుంగభద్ర జలం రాయలసీమ ప్రాంతానికి రావాల్సిన వాటా సక్రమంగా రాకపోవడం వల్ల రాయలసీమ రైతాంగానికి అన్యాయం జరుగుతుందన్నారు. మరోవైపు కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర గంగావతి తాలూకా నవలే వద్ద 31 టీఎంసీల సామర్థ్యం తో జలాశయం నిర్మాణానికి ఎత్తులు వేయడం సరికాదన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి పై ఒత్తిడి తీసుకువచ్చి కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి రాయలసీమ ప్రాంతానికి రావాల్సిన నీటి వాటా పై చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవైపు సాగునీరుకు నీరు అందక వలసల బాటలు పడుతున్నాయని , ఉన్న భూములు సాగు చేసుకోలేక రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు భూమ్ భూములను అమ్ముకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఉన్న డిమాండ్లకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని ఆయన కోరారు . ఈనాటికి ఆర్డీఎస్ ఆనకట్ట వివాదం అలాగే ఉందని కర్ణాటకలో చేపట్టబోయే బ్రిడ్జి కం బ్యారేజీలను అనుమతులకు ప్రజాప్రతినిధులు అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు . కర్ణాటక చెందిన అధికారులు మన ప్రాంత ఇంజనీర్లపై ఒత్తిడి తీసుకొని వచ్చి నివేదిక కు అనుమతి ఇవ్వాలని ఒత్తిడి తీసుకురావడం సరికాదన్నారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీ మేరకు గుండ్రేవుల ప్రాజెక్టు పనులు చేపట్టేందుకు తెలంగాణ కర్ణాటక ముఖ్యమంత్రులతో సమావేశం అవ్వాలని ఆయన కోరారు. గుండ్రేవుల రిజర్వాయర్ వల్ల ఇదొక టీఎంసీ నీటిని నిల్వ చేసుకొని సాగు త్రాగునీరుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వేసవికాలం వస్తే నీటి ఎద్దడి ఉంటుందని రేపటి తరానికి నీటి ఎద్దడి లేకుండా ఇబ్బందులు పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందన్నారు. అదేవిధంగా అలగనూరు జలాశయం శాశ్వత మరమ్మతుల కోసం ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయిస్తే నీటి నిల్వ చేయవచ్చునని లేనిపక్షంలో నీటి ఎద్దడి మరింత పెరిగే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రాల మధ్య నీటి యుద్ధాలు జరగకుండా ముందస్తు చర్యలు కేంద్రం యోగం చేసుకుని సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. నదుల అనుసంధానం చేస్తే నీటి సమస్య ఉండదని దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సాధించాలని మాటల కంటే చేతల్లో చూపించాలని ఆయన కోరారు.

# క్లస్టర్ యూనివర్సిటీ ఖ్యాతిని పెంచాలి

## వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 6 (రిపబ్లిక్ న్యూస్)** క్లస్టర్ యూనివర్సిటీ విద్యార్థులు వివిధ రంగాల్లో ప్రతిభ చాటి విశ్వవిద్యాలయం ఖ్యాతిని పెంచాలని వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ అన్నారు. జనవరి 26 ఢిల్లీలోని రిపబ్లిక్ డే పేరేడ్లో పాల్గొని వచ్చిన క్లస్టర్ యూనివర్సిటీ బి ఏ మూడో సంవత్సరం విద్యార్థి, ఎన్ సి సి క్యాడేట్ అయిన డి విష్ణువర్ధన్ ను వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్, రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు శాలువతో గురువారం యూనివర్సిటీలో సన్మానించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీ అంటేనే ఎంతో ప్రతిష్టాత్మకమైనదని ఈ విశ్వవిద్యాలయం దక్షిణ భారతదేశంలోనే మొదటిదని ఇక్కడ చదివే విద్యార్థులు కూడా ఎంతో ప్రతిభతో ముందుకు సాగుతూ విశ్వవిద్యాలయానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. క్లస్టరు యూనివర్సిటీ ఎన్ సి సి క్యాడెట్లు సైన్యం, పోలీస్ పారా మిలిటరీ దళాల్లో చేరి దేశానికి సేవ చేయాలని సూచించారు. రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీ అంటేనే ప్రత్యేకమైనదని ఇక్కడ చదివే విద్యార్థులకు, ఎన్ సి సి క్యాడేట్లకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని విద్యార్థులు ఈ అవకాశాలను ఉపయోగించుకుని ఉన్నత రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా శాంతి విష్ణువర్ధన్ ను అభినందించారు. తమ కళాశాలకు ఒక మైలురాయి వంటిది అన్నారు విద్యార్థులు కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు వైస్ ప్రిన్సిపాల్, సైన్స్ విభాగం డీన్ సత్యనారాయణ, కామర్స్ విభాగం డీన్ నాగన్న, ఎన్సిసి అధికారి కాంబ్లీ నాయక్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ (సీఈ) బాలసుబ్రమణ్యం, ఎన్సిసి క్యాడేట్ తండ్రి ప్రకాష్, ఎన్ సి సి క్యాడేట్లు పాల్గొన్నారు.

# చదివే కొద్దీ విస్తుపోయే నిజాలు

- ఆడ పిల్లల పాలిట వీళ్ళు యముళ్ళు
- నభయం..నలజ్జ..లేదు
- ఒకడి టార్గెట్ 100...మరొకడి టార్గెట్ 300
- మతి తప్పిన మదపిచ్చోళ్లు
- వామ్మో...ఆడ పిల్లలు అంటే వీళ్ళకి ఆట బొమ్మలా
- పోలీసుల విచారణలో షాక్ కి గురి చేస్తున్న నిజాలు

ఫిబ్రవరి 6 (రిపబ్లిక్ న్యూస్)

**కామంతో కళ్లు మూసుకుపోయినవాడికి సిగ్గూ భయం రెండూ ఉండవు.సమాజం పట్ల బాధ్యత ఉంటుందని ఎలా అనుకుంటాం...ఎందుకు ఆశిస్తాం అక్షరం ముక్క రానివాడైనా...మాస్టర్స్ డిగ్రీ చదివినవాడైనా..అందరిదీ అదే బాపతు.ఎవ్వరికీ కనీస ఇంగితం లేదు. చట్టాలంటే భయం లేదు.ప్రస్తుతానికి తెలుగురాష్ట్రాల్లో ఓ నలుగురు కామోన్మాదులపై ఇంట్రస్టింగ్ టాక్ నడుస్తోంది.మతితప్పి,మదమెక్కిన కామ పిశాచుల స్వైరవిహారం సమాజంలో ఏ రేంజ్‌లో నడుస్తోందో తెలుస్తోంది. 100మంది అమ్మాయిలే నా టార్గెట్ అంటాడొకడు.ట్రిపుల్ సెంచరీ కొట్టాకే విశ్రమిస్తానంటాడు ఇంకొకడు. అపరిచితుడి వేషం కట్టి నమ్మించి అమ్మాయిల మానప్రాణాల్ని పణంగా పెట్టి కోట్లు కొల్లగొడతాడు ఇంకొకడు.వయసు మళ్లిన ముసలోళ్ల మీద కూడా అఘాయిత్యానికి పాల్పడతాడు మరొకడు.పశువుల్ని కూడా వదిలిపెట్టనంత క్రూరంగా ఘోరంగా మతి తప్పి మదపిచ్చి పట్టి ఊరుమీద పడే తోడేళ్ల కథలు ఎన్నంటే ఏం చెప్పగలం..? ఇలా ఆంధ్రప్రదేశ్,తెలంగాణలో కామపిశాచులు రెచ్చిపోతున్నారు. మగాళ్ల ముసుగుతన్ని ఆడపిల్లల పాలిట తోడేళ్లుగా మారుతున్న వైల్డ్ ఎనిమల్స్ మన సమాజంలో మన మధ్యనే మన చుట్టూనే యదేచ్ఛగా తిరుగుతున్నారు. ఒక్కటొక్కటిగా బైటికొస్తున్న క్రైమ్ కహానీలు...వాటి మాటున నక్కి ఉండే కామాంధుల కథలు.నైతికంగా మనమెక్కడున్నామో నిగ్గదీసి అడిగేస్తున్నాయి.ఇటీవల తెలుగురాష్ట్రాల్లో వెలుగుచూసిన కొన్ని నికృష్టమైన ఉదంతాలు.సమాజాన్ని చీడపురుగులు ఎంత పట్టిపీడిస్తున్నాయో అర్థమౌతోంది.ఇలాంటి నేరస్తుల్లో వెలుగులోకి వచ్చిన నేర వివరాలు...**

## బత్తుల ప్రభాకర్,మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్ :

బత్తుల ప్రభాకర్.. మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్ 80కిపైగా కేసులున్న ఘరానా దొంగ. మూడేళ్ల నుంచి తప్పించుకు తిరుగుతూ...ఎట్టకేలకు గచ్చిబౌలిలోని ఓ పబ్బులో దొరికాడు.పోలీసులపైనే ఫైరింగ్ చెయ్యబోయి అరెస్టయ్యాడు.రిమాండ్‌కు తరలించారు.అతగాడుండే రూమ్‌కి వెళ్లి వాడి క్రిమినల్ నేచర్ చూసి పోలీసులే షాకయ్యారు.నెలకు లక్ష రూపాయలు అద్దె ఇస్తూ...ఖరీదైన ఇంట్లో లావిష్ లైఫ్ ఎంజాయ్ చేస్తున్న ప్రభాకర్‌కి సినీ ఫక్కీలో రెక్కీ నిర్వహించి సింగిల్‌గానే దొమ్మీలు, దోపిడీలు చేయడం అతని హాబీ. ఇంతేకాదు...బత్తుల ప్రభాకర్ అనే ఈ నేరగాడికి ఇంకో మాయరోగం కూడా ఉంది.అతడి ఛాతీ మీదుండే టాటూల్ని డీకోడ్ చేస్తే...విస్తుగొలిపే విషయాలు తెలిసొచ్చాయి.ముఖ్యంగా ఎడమవైపు ఆఠీను గుర్తుతో కూడిన ఆ వన్‌డబుల్‌జీరో కథేంటి..? వందమంది అమ్మాయిల్ని ట్రాప్ చేసి ఎంజాయ్ చేయాలన్నది తన టార్గెట్ అట.గుండెల మీద పచ్చబొట్టు పొడిపించుకుని మరీ టార్గెట్ పెట్టుకున్నాడంటే...ఈ కామాంధుడి మురికి లీలామృతం ఏ పాటిదో అర్థం చేసుకువాలి.ఇప్పటిదాకా ఎంతమంది ఆడపిల్లల జీవితాల్ని కబళించాడు.రాడార్‌లో ఇంకెంతమంది అమ్మాయిలున్నారు అని పోలీసులు ఆరా తీస్తున్నారు.

## మస్తాన్ సాయి..వీడో కసాయిగాడు :

మస్తాన్ సాయి అనే ఇంకొకడి టార్గెట్టయితే అంతకుమించి.ఏకంగా 300 మంది అమ్మాయిల పరువుని బ్లూ ఫిలింస్‌లో దాచిపెట్టిన కసాయిగాడు. లావణ్య-రాజ్‌తరుణ్ లవ్వాయణంలో వెలుగుచూసిన ఇంట్రస్టింగ్ క్యారెక్టర్ పేరే పేరు మస్తాన్ సాయి.ఇంతవరకూ లావణ్య వైవాహిక జీవితంలో మాత్రమే తనదైన పాత్ర పోషించిన ఇతగాడి మీద లేటెస్ట్‌గా మరో కేసు నమోదైంది.ఆ కేసు డీటెయిల్స్ చూస్తే...కళ్లు బైర్లు గమ్ముతాయి.వందకాదు రెండొందలు కాదు.ఏకంగా 300మంది అమ్మాయిల బతుకుల్ని బజారుకీడ్చిన శాల్తీ ఇది.ప్రేమ పేరుతో ఆడపిల్లల్ని ముగ్గులోకి దింపడం..పెళ్లి చేసుకుంటానని.. యూట్యూబ్‌లో అవకాశాలిస్తానని ఆశ పెట్టడం..ఇదీ వీడు వెలగబెడుతున్న ప్రొఫెషన్.కొందరమ్మాయిల్ని శారీరకంగా వాడుకుని,డ్రగ్స్‌కి బానిసలుగా మార్చి.. వీడియోకాల్స్ ద్వారా అశ్లీల చేష్టలకు పాల్పడి సదరు వీడియోల్ని తన దగ్గర భద్రపర్చుకోవడం ఇదే ఇతగాడి మేనరిజం.బాత్రూముల్లో,బెడ్‌రూముల్లో స్పై కెమెరాలతో రికార్డ్ చేసిన వీడియోల్ని హార్డ్‌డిస్క్‌లో దాచుకున్నాడు.తనతో సన్నిహితంగా మెలిగిన అమ్మాయిల వ్యక్తిగత రహస్యాలన్నీ మెమరీ కార్డులో ఉండిపోయాయి.ఎవరైనా ఎదురుతిరిగి ప్రశ్నిస్తే వీడియోల్ని పబ్లిక్‌లో పెడతానని బ్లాక్‌మెయిల్‌కి దిగుతాడు.రాజ్‌తరుణ్ కేసులో ఆధారాల కోసం మస్తాన్ సాయి హార్డ్ డిస్క్ తీసుకున్న లావణ్యకు%ా% అందులో ఉన్న వీడియోలను చూశాక మైండ్ బ్లాకైంది.300మంది అమ్మాయిల వీడియోలున్న ఆ హార్డ్ డిస్క్ ఇప్పుడు నార్సింగి పోలీసుల అదీనంలో ఉంది. మస్తాన్ సాయి ట్రాప్‌లో చిక్కిన ఆ 300 మంది అమ్మాయిలిప్పుడు బితుకుబితుకుమంటూ బతుకుతున్నారు.

## దేవనాయక్,అపరిచితుడి క్యారెక్టర్ :

దేవనాయక్ కథలో వీడిది అపరిచితుడి క్యారెక్టర్.ఒక అమాయక మహిళను స్నేహం పేరుతో నమ్మించి,న్యూడ్ వీడియోలు తీసి,బెదిరించి కోట్లు కొల్లగొట్టిన కేటుగాడు.హైదరాబాద్ అమ్మాయి...నిడదవోలు అబ్బాయి.ఇదీ కథ పేరు.సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ వుమెన్స్ హాస్టల్‌లో ఉంటున్న ఒకమ్మాయికి అనూష అనే మరొకమ్మాయి పరిచయమైంది.ఆమె ద్వారా పరిచయమైన వ్యక్తి



దేవనాయక్.మాటామాటా కలిపి ఏదైనా అవసరమొస్తే చెప్పు...ఆదుకుంటా అంటూ ఆపద్బాంధవుడిలా ఫోజు కొట్టేవాడు..ఆ తర్వాత ప్లాన్ ను అమలు చేసేవాడు.వన్ ఫైన్ మార్నింగ్ ఒక అగంతకుడి నుంచి ఫోన్ కాల్...నీ న్యూడ్ ఫోటోలు నా దగ్గరున్నాయని బెదిరింపు. అడిగినంత ఇవ్వకపోతే సోషల్ మీడియాలో పెడతానని బ్లాక్‌మెయిల్..! భీతావహురాలైన అమ్మాయి సాయం కోసం దేవనాయక్‌ను ఆశ్రయించింది. వాడి అంతు చూస్తా...సెటిల్ చేస్తా అంటూ నమ్మబలికాడు దేవనాయక్.ఇదే అదనుగా..కొంత ఖర్చవుతుంది అంటూ ఆమె దగ్గరనుంచి డబ్బులు రాబట్టుకోసాగాడు.సెటిల్మెంట్ విషయంలో గొడవ జరిగిందని,దెబ్బలు తగిలాయని,ఆస్పత్రి ఖర్చులని చెప్పి మరికొంత డబ్బు తీసుకున్నాడు.తీరా ఆరా తీస్తే...ఫోన్ చేసి బెదిరించిన అగంతకుడే ఈ దేవాంతకుడని,అసలు సూత్రధారి ఈ అపరిచితుడేనని తెలిసి షాకయింది ఆ అమ్మాయి.నిడదవోలు పోలీసులు ఆశ్రయించి...జరిగిందంతా చెప్పేసింది.కానీ...అప్పటికే న్యూడ్‌ఫోటోల్ని చూపెట్టి రూ.2.53కోట్లు లాగేసుకున్నాడు.ఒక మహిళ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని.. బ్లాక్‌మెయిల్‌కి పాల్పడి ఈ రేంజ్‌లో దగా చేసిన దేవనాయక్.ఇప్పుడు పోలీసుల కస్టడీలో ఉన్నాడు.అతగాడి నుంచి రూ. 1.81కోట్లు రికవరైంది.

## మానవ మృగం.. ఒంటరిగా ఉన్న వృద్ధురాళ్ళే వీడి టార్గెట్

వీడి పేరు మంజు...కేరాఫ్ గుంటూరు జిల్లా పెదనందిపాడు.మద్యానికి బానిసై ఒళ్లు కొవ్వెక్కి..కళ్లనిండా కామక్రోధాలు నింపుకుని...జులాయిగా తిరుగుతుంటాడు.ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళలపై తెగబడి అత్యాచారం చేసి హతమారుస్తాడు.2023లో 85ఏళ్ళ వృద్ధురాలిపై అత్యాచారం చేస్తే...ఆమె తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది.గత ఏడాది మార్చిలో మరొక వృద్ధురాలిని కూడా ఇలాగే చేశాడు.ఈ కేసులో రిమాండ్ ఖైదిగా ఉన్న మంజు ఈ నెల 1న బెయిల్‌పై విడుదలయ్యాడు.వీడు జైలుకెళ్లొచ్చినా వాడిలోపలుండే మృగం అలాగే ఉంది.పెదనందిపాడులో ఒక గుడిలో పనిచేసే రమణమ్మ అనే ముసలావిడ చనిపోయింది.ఆమె మెడపై తీవ్ర గాయాలుండడంతో అనుమానమొచ్చి పోలీసులు ఆరా తీశారు.ఆ ఇంటి సమీపంలోనే మంజు, అతని స్నేహితుడు సాంబ ఉండటంతో అనుమానం బలపడింది.స్థానికులిచ్చిన సమాచారం మేరకు ఫిర్యాదు రాసుకుని దర్యాప్తు చేస్తే...రమణమ్మపై అత్యాచారం చేసింది మంజునే అని తేలింది.వాడి పేరు తలిస్తేనే వణుకుతోంది పెదనందిపాడు గ్రామం.ఇలా కామ పిశాచులు పేట్రేగి పోవడం...తెలుగు రాష్ట్రాల్ని కలవర పెడుతోంది.మతి తప్పిన...మదమెక్కిన కామాంధులు ఎక్కడెక్కడ నక్కివున్నారో.. ఎప్పుడు? ఎలా ? ఎవరి మీద తెగబడతారో అని బెదిరిపోవాల్సిన పరిస్థితి.ముఖ్యంగా అమ్మాయిల జీవితాలను నాశనం చేయడానికి టార్గెట్ పెట్టుకుని మరీ వేటాడుతున్న తోడేళ్ల గురించి జనంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది.సమాజంలో నేరాలు- ఘోరాలు ఎంత ముదిరిపోతున్నాయంటే..మహిళపై అత్యాచారం చేసి హతమార్చారన్న వార్తల్ని ఇవాళారేపూ రెగ్యులర్‌గా వింటున్నాం.దానికి హత్యాచారం అని మనకు మనమే కొత్త పేరు పెట్టుకోవాల్సిన పరిస్థితి.ఢిల్లీ నిర్భయ నుంచి కోల్‌కతా ఆర్జీకర్ హాస్పిటల్ కేసు దాకా...ఎన్నో చేదు జ్ఞాపకాలు...అన్నీ అత్యంత క్రూరమైన నేరాలే.ఎక్కడో కాదు...ఇక్కడ...మన మధ్యనే యధేచ్ఛగా తిరుగుతున్న మానవమృగాల పట్ల అప్రమత్తంగా ఉండడం ఎలా? వీళ్లను బోనెక్కించడానికి మనకుండే చట్టాలు సరిపోతాయా.. వందమంది అమ్మాయిల్ని ట్రాప్ చేయాలని కలలు గన్న బత్తుల ప్రభాకర్.. 300మంది అమ్మాయిల న్యూడ్ వీడియోలతో వాళ్ల బతుకుల్ని శాసించబోయిన మస్తాన్ సాయి.. న్యూడ్ వీడియోల పేరుతో బ్లాక్‌మెయిల్ చేసి సొమ్ములు వెనకేసుకున్న దేవనాయక్.. గంజాయి మత్తులో వృద్ధ మహిళపై పైశాచికత్వానికి పాల్పడే మంజు..! ప్రస్తుతానికి ఈ నలుగురూ శాంపిల్ పీస్‌లే.ఒకడు హైక్లాస్ ఐతే మరొకడు ఊర మాస్.క్రైమ్ నేచర్‌లో ఒక్కొక్కడిదీ ఒక్కో రేంజ్ ! లక్ష్యం మాత్రం ఒక్కటే...మహిళల మాన ప్రాణాల్ని కబళించడం.

చదువుకున్నవాళ్లూ,చదువుకోనివాళ్లూ అన్న తారతమ్యం లేదిక్కడ. అందరిలోనూ వేళ్లూనుకుపోయిన ఈ నేర ప్రవృత్తికి కారణమేంటి.. పెళ్లిచేసుకుంటామని నమ్మించి శారీరకంగా వాడుకునే ఉదంతాల్లో ఛోటా మోటా సెలబ్రిటీలే ఎక్కువగా ఉన్నారన్నది ఒక రిమార్క్.ఇప్పుడు మస్తాన్ సాయి చేతిలో అలా మోసపోయిన కేసే లావణ్యది.అది లవ్వా లేక పక్కా ప్రణాళికనా ? వాడు ఒలకబోసేది ప్రేమా లేక కామమా.. తెలుసుకునేలోగా జరగరానిదంతా జరిగిపోతుంది.కేటుగాడి చేతిలో మోసపోడానికి ఒక వస్తువుగా మారిపోతోంది సగటు అమ్మాయి.ప్రేమలో నిండా మునిగినప్పుడు. ఫోటోలు-వీడియోలంటూ వెర్రిపనులకు సరెండరై ఆనక మోసపోవద్దన్నది సైకాలజిస్టుల సూచన.నేరానికి పాల్పడ్డవాడు కొద్దోగొప్పో పేరు-పరపతి ఉంటే లీగల్‌గా సేఫ్ సైడ్‌లో ఉంటాడు.ఆ మేరకు ముందే ప్లాన్ చేసుకుంటాడు. ఒకవేళ అరెస్టయినా ఈజీగానే స్టేషన్ బెయిల్ తెచ్చుకుంటాడు.ఏదిఏమైనా దగా పడేది మాత్రం అమాయకపు అమ్మాయిలే.ఇలాంటి వారి నేరాలకు కట్టడి ఎక్కడ ? మహిళలకు భరోసా ఎక్కడ ? మేధావులు,సామాజిక వేత్తలు, ప్రతిఒక్కరు పెద్దఎత్తున చర్చ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బ్యాంకు ఈకేవైసీ కోసమే తప్ప వేరే ఉద్దేశం లేదు

## షర్మిలమ్మ ముఖ్యమంత్రి చేయడమే మా లక్ష్యం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పి మురళీకృష్ణ

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్) బ్యాంకు ఈకేవైసీ కోసమే తప్ప ఇతర ఉద్దేశాలు లేవని షర్మిలమ్మ ముఖ్యమంత్రి చేయడమే మా ఉద్దేశమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే టిటిడి బోర్డు మాజీ సభ్యులు పీ మురళీకృష్ణ తెలియజేశారు. ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్సీ బజారన్న, మైనార్టీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ ఒక సంవత్సరం నుండి బ్యాంకు లావాదేవీలకు తప్పకుండా ఈకేవైసీ కావాలని లేదంటే అకౌంట్ బ్లాక్ లిస్టులో పడుతుందని బ్యాంకు వారు ఒత్తిడి చేసినందు వల్లనే తప్పని పరిస్థితుల్లో చేయాల్సి వచ్చిందని కావాలంటే యూనియన్ బ్యాంకులో విచారించుకోవచ్చని
ఇది కేవలం ఈకేవైసీకి మాత్రమే అది కూడా ముందుగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కళా వెంకట్రావు భవనం పేరు పెడితే రిజెక్ట్ చేశారని రెండవసారి కళా వెంకట రావు భవనం పేరుతో యాక్సెప్ట్ చేశారని కేవలం బ్యాంకు లావాదేవీలు స్టాఫ్ జీతాలు ఆఫీస్ ఖర్చుల కొరకు మాత్రమే అని మా బ్యాంకు యూనియన్ బ్యాంకు యు కాన్ ప్లాజా మొదటి అంతస్తులో ఉన్నదని బ్యాంకు రూల్స్ ప్రకారము ఈ కేవైసీ తప్పకుండా కావాలి లేకుంటే మీ అకౌంటు రద్దు అవుతుందని తెలియజేసినందు వలననే మీ పార్టీకి సంబంధించిన అథెండికేషన్ లేదు తప్పకుండా కావాలి అలా ఉంటేనే లావాదేవీలు జరుగుతాయని బ్యాంకు వారు చెప్పినందువలననే రిజిస్ట్రేషన్ చేయవలసి వచ్చిందని. గతంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గారు పార్టీ కార్యాలయమునకు విచ్చేసి పార్టీ కార్యాలయాన్ని పర్యవేక్షించి వాస్తు ప్రకారం కొన్ని గదులను సవరించుకోవాలని సూచించారని పార్టీ కార్యాలయమునకు సంబంధించిన పత్రాలు చేసుకోవాలని సూచించారని. సొసైటీ రిజిస్ట్రేషన్ లో చూస్తే దానిపైన ఎలాంటి అక్రమాలు జరిగేటట్టు లేదని లోన్ లు ఎలా ఇస్తారని. లోన్లు ఇస్తామని కానీ తీసుకుంటామని కానీ ఎక్కడ ఆ బైలాసులో మెన్షన్ చేయలేదని కేవలం ఈ కేవైసీ మీదనే ఈ ప్రోగ్రాం జరిగింది తప్ప వేరే ఉద్దేశం లేదని ఉదయం మాట్లాడిన వారికి ఒక విన్నపం దయచేసి కాంగ్రెస్ పార్టీ పరువును బజారుకిచ్చుడం పద్ధతి కాదని ఏదైనా ఉంటే అధిష్టానం దృష్టికి తీసుకుని వెళ్లి సామరస్యంగా పరిష్కరించుకోవాలి తప్ప ఈ విధంగా వివాదాలు చేయడం సరైన పద్ధతి కాదని ఏ బ్యాంకు లోనైనా ఎక్కడనైనా మేము లోనుకు అప్లై చేసినట్టుగా రుజువు చేయాలని మాటలు మాట్లాడితే సరిపోదని తేలితే దానికి ఏ శిక్షకైనా మేము సిద్ధంగా ఉన్నామని ఒకవేళ అడిగిన దాఖలాలు ఉంటే మీ వద్ద ఉంటే తెలియజేయండి. కంప్లైంట్ ఇచ్చారు త్వరలో ఎవరిది తప్పు ఎవరిది ఒప్పు అనేది బయటికి వస్తాయి




దయచేసి మీరు మాట్లాడేటప్పుడు పార్టీ పరువును, మర్యాదలను గుర్తుపెట్టుకుని మాట్లాడాలని తెలుసుకొని విచారించుకొని మాట్లాడితే బాగుంటుందని తొందరపడి పార్టీ పరువును బజారుకీడ్చడం సరైన పద్ధతి కాదని దీనివల్ల నంద్యాల డిసిసి అధ్యక్షులు ఏమైనా లాభం ఉందా విచారించకుండానే దయచేసి మీరు మాట్లాడే ముందు ఒకసారి మాతో వివరణ తీసుకుంటే సమస్య ఇంతవరకు వెళ్ళేది కాదని తొందరపడి పార్టీ పరువును బజారుకీర్చాలని ఉద్దేశంతో ఇలా మాట్లాడడం సరైన పద్ధతి కాదని నేను ఎన్ని కోట్లకు లోను అప్లై చేశానని అన్నారు, నాకు అవసరం లేదని నేను దళితుడిని అయినా మా ఇంట్లో సభ్యులు డాక్టర్లని క్రమశిక్షణ గల కుటుంబమని ఒకసారి ఎమ్మెల్యేగా చేశాను ఒకసారి టిటిడి బోర్డు సభ్యునిగా చేశానని నాకు దేవుని ఆశీస్సులు దీవెనలు ఉన్నాయని ఒకరి సొమ్ము తినాల్సిన అవసరం లేదని కొందరు పనిగట్టుకుని సోషల్ మీడియాలో గౌరవ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ ఉద్దేశపూర్వకంగా విమర్శిస్తున్నారని ఆమెను ఈ ఇష్యూలోకి లాగడం సమంజసం కాదని షర్మిలమ్మ మేడం గారిని ఈ సమస్య లోకి లాగ వద్దని షర్మిలమ్మ మేడం ముఖ్యమంత్రి చేయడమే మాఉద్దేశం అని కావాలంటే కలిసి రండి అని బురద జల్లి పార్టీకి నష్టం కలిగించే విధంగా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదని అధిష్టానం ఆదేశించిన ప్రతి కార్యక్రమమును నిర్వహిస్తున్నామని ఇది కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అని సముద్రం లాంటిదని నాయకులను కార్యకర్తలను తప్పుదోవ పట్టించవద్దని ఏదైనా ఉంటే అధిష్టానంతో మాట్లాడుకుని సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని మురళీకృష్ణ తెలియజేశారు. అనంతరం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ మాట్లాడుతూ ఈరోజు జిల్లా కాంగ్రెస్ ఎస్సి సమావేశము నిర్వహించు కుంటున్న సందర్భంలో పురుగు జిల్లా నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ గారు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష గారు ఉద్దేశపూర్వకంగా వచ్చి దళితులమని చిన్న చూపుతో మా కార్యక్రమాన్ని తప్పుదోవ పట్టించాలనే ఉద్దేశంతో మీటింగ్ జరగకుండా చేశారు. మా సమావేశమునకు వచ్చిన జనాలను భయభ్రాంతులకు గురిచేసి వెళ్లిపోయే విధంగా చేసి చేసినారు కనుక దీన్ని నేను అవమానంగా భావిస్తున్నాను అని నంద్యాల డిసి అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ పైన సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష గారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బజారన్న తెలియజేశారు. జిల్లా అధ్యక్షుని అనుమతి తీసుకోకుండగా జిల్లా కార్యాలయంలో కార్యాలయంలో ఈ కార్యక్రమం జరపాలన డిసిసి గారి అనుమతి తప్పనిసరి అని వారు అలా చేయకుండా మా జిల్లా ఎస్సీ సెల్ సమావేశం జరుగుతుండగా వచ్చి మమ్మల్ని అవమానపరుస్తూ ప్రెస్ మీట్ పెట్టడం ఎంతవరకు సమంజసం అని బజారన్నగారు ఆవేదన వ్యక్తం చేశారు.

# బలగం వేణు.. ఎల్లమ్మకు సర్వం సిద్ధం




బలగం సినిమాతో దర్శకుడిగా మారి తోలి ప్రయత్నంలోనే సూపర్ హిట్ కొట్టి బలగం వేణుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2023 లో విడుదలైన ఈ సినిమా ప్రశంసలతో పాటు కాసుల వర్షం కురిపించింది . వేణు ఈ చిత్రానికి గాను జాతీయ అవార్డు సైతం అందుకున్నాడు. ఇదిలా ఉండగా ఈ సినిమా రిలీజ్ అయి చాలా కాలం అవుతున్నా కూడా మరో సినిమాను పట్టాలెక్కించలేదు ఈ దర్శకుడు. బలగం సినిమాను నిర్మించిన దిల్ రాజు బ్యానర్ లోనే తన రెండవ సినిమా చేయాల్సి ఉంది.అయితే ఈ కథ అందరి చుట్టూ తిరిగ్గి ÷నైల్ గా యంగ్ హీరో నితిన్ దగ్గరకు వచ్చి చేరింది. పలు మార్పులతో మొత్తానికి ఈ సినిమా అక్కడ ఓకే అయింది. ఈ కథకు నిర్మాత దిల్ రాజు ఇప్పటికే యల్లమ్మ అనే టైటిల్ ను రిజిస్టర్ చేసి ఉంచారు. ప్రస్తుతం నితిన్ చేస్తున్నరాబిన్ హుడ్, తమ్ముడు సినిమాలు చివరి దశ షూట్ లో ఉన్నాయి. ఇక ఇప్పుడు వేణు దర్శకత్వంలో ఎల్లమ్మ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్నాడు నితిన్. కాగా ఈ సినిమాను ఫిబ్రవరి ఎండింగ్ లేదా మార్చ్ లో ముహూర్తం పూజ ఉండనుందట. ఏప్రిల్ లేదా మే నుండి షూటింగ్ మొదలు కానుంది. నితిన్ ను సరికొత్తగా చూపించేందుకు కొత్త మెకోవర్ ట్రై చేస్తున్నాడు దర్శకుడు వేణు యెల్డండి. దాదాపు రెండేళ్లుగా ఈ కథ మీద కసరత్తులు చేస్తున్న వేణు ఈ సినిమాతో నితిన్ కు ఎంత పెద్ద హిట్ ఇస్తాడో చూడాలి.

# ఫిబ్రవరి 6న తెలుగు సినిమా దినోత్సవం

## ఏటా పండుగలా నిర్వహించాలని ఛాంబర్ నిర్ణయం




తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 6వ తేదీని తెలుగు సినిమా దినోత్సవంగా సెలబ్రేట్ చేయాలని, అలాగే ఛాంబర్ తరఫున ఉత్తమ ప్రదర్శన కనబరిచిన చిత్రాలు, నటీనటులకు అవార్డులు, పద్మ ఇంకా ఇతర అవార్డులు పొందిన వారందరినీ సన్మానించాలనేలా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. 'భక్త ప్రహ్లాద' విడుదలైన ఫిబ్రవరి 6ను తెలుగు సినిమా పుట్టిన రోజుగా ఇకపై గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయనున్నట్లుగా తెలుపుతూ.. ఆ రోజున ప్రతి నటీనటుడి ఇంటిపైన, అలాగే రాష్ట్రంలోని థియేటర్లపైనా జెండా ఎగురవేయాలని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ పేర్కొంది. ఈ మేరకు తెలుగు సినిమా పుట్టినరోజుకు సంబంధించిన జెండా రూపకల్పన బాధ్యతను సీనియర్ సినీ రచయిత పరిచూరి గోపాలకృష్ణకు అప్పగించినట్లు ఫిల్మ్ ఛాంబర్ తెలిపింది. గురువారం తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రముఖులు పాల్గొని.. ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. ఈ ఏడాది సింపుల్‌గా ప్రారంభించి, ప్రతి ఏడాది ఘనంగా చేయదలిచాము. తెలుగు సినిమా పుట్టుకను రాబోయే తరాలకు కూడా గుర్తుండేలా చేయాలన్నదే మా ప్రయత్నం. తెలుగు సినిమా చరిత్ర రాబోయే తరాలకు తెలియాలనే తెలుగు సినిమా దినోత్సవం జరపుతున్నాము. వచ్చే ఏడాది నుంచి గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయటంతో పాటు.. ఆ ఏడాది ప్రతిభావంతులకు, పద్మ అవార్డ్ గ్రహీతలను సన్మానించే పరిశీలన చేస్తున్నాము. గద్దర్ అవార్డ్స్‌పై తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా ఉంది. సినిమా ఇండస్ట్రీ గురించి, వ్యక్తుల గురించి తక్కువ చేసి మాట్లాడే వారిని ఎప్పటికప్పుడు ఛాంబర్ కట్టడి చేస్తూనే ఉంది. వివాదాస్పద కామెంట్స్ చేసే వారు తామెంటో కూడా చూసుకోవాలని సూచించారు. 'భక్త ప్రహ్లాద' విడుదలైన ఫిబ్రవరి 6 తెలుగు సినిమా పుట్టిన రోజు. తమిళ వాళ్లు మాది అని చెప్పుకునే 'కాళిదాసు' మన తెలుగు సినిమానే. హిందీ తొలి సినిమా 'ఆలం ఆరా', తెలుగు వారి 'భక్త ప్రహ్లాద', తమిళ వారి 'కాళిదాసు' ఇలా అన్నీ సినిమాల్లో ఎల్ వి ప్రసాద్ యాక్ట్ చేశారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ ఇండస్ట్రీకి రెండు కళ్లలా తెలుగు సినిమా పరిశ్రమలో చరిత్ర సృష్టించారు. సినిమా వారంతా గర్వపడే రోజు ఇదని పేర్కొన్నారు.

ఫిబ్రవరి 6ను ప్రతి ఏడాది తెలుగు సినిమా దినోత్సవంగా గ్రాండ్‌గా జరపనున్నాం. 1973లో నన్ను అట్లూరి పూర్ణచంద్రరావు పరిచయం చేశారు. వారు సినిమా రిప్రజంటేటివ్‌గా కెరీర్ ప్రారంభించి నిర్మాతగా మారి ఎన్నో గొప్ప సినిమాలు చేశారు. ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు అని నటుడు మురళీమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పరుచూరి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాలీవుడ్‌లోనూ ఒత్తిడి షరా మామూలే

## మలయళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్



ఈ మధ్యకాలంలో స్టార్ హీరోలు టాలీవుడ్ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు సంపాదించు కుంటున్నారు. ఇందులో మలయళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఒకరు. 'సలార్' మూవీలో ప్రభాస్‌తో సమానంగా నటించి తెలుగులో తిరుగులేని పాపులారిటి దక్కించుకున్నాడు. తాజాగా స్వీయ దర్శకత్వంలో 'లూసిఫర్2: ఎంపురాన్' మూవీలో నటిస్తున్నాడు పృథ్వీరాజ్. ఇందులో మోహన్‌లాల్ కథానాయకుడిగా నటించాడు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమా కోసం ప్రమోషన్ భారీగానే చెస్తున్నారు మూవీ టీం. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గోన్న పృథ్వీరాజ్ సుకుమారన్ మలయాళ ఇండస్ట్రీలో ఒత్తిడి గురించి వైరల్ కామెంట్స్ చేశాడు.. చాలా వరకు మిగతా ఇండస్ట్రీలలో ఉన్నంతగా ఓతిడి మాలీవుడ్ లో ఉండదు అంటారు నిజమా? అని ప్రశ్నించడంతో పృథ్వీరాజ్ స్పందిస్తూ.. ' మిగతా ఇండస్ట్రీల లాగే మలయాళంలో కూడా సినిమాకి లాభాలు రావడానికి చాలా ఒత్తిడి ఉంటుంది. అంత ఒత్తిడిలో కూడా మాలీవుడ్ గొప్ప సినిమాలు అందిస్తోంది. కానీ మంచి కథలు కాకపోతే ప్లాప్ అవ్వడం కాయం అని ప్రేక్షకులు ఇప్పటికే ఎన్నోసార్లు నిరూపించారు. ఈ విషయంలో వాళ్లకు కృతజ్ఞతలు చెప్పాలి. ఎందుకంటే ఈ కారణంగా గత కొంత కాలంగా నటీనటులు ఎవరు? దర్శకుడు ఎవరు? అనే దానితో సంబంధం లేకుండా మంచి సినిమాలు భారీ కలెక్షన్లను సొంతం చేసుకుంటున్నాయి. మేము విజయం సాధించాం అనడానికి ఇదే నిదర్శనం. కథ బాగుంటే హీరో ఎవరనేదానితో సంబంధం లేకుండా మూవీ హిట్ అవుతాయి. అందుకే మంచి కథను ఎంచుకుంటే ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నాం. మన పనికి మనం కట్టుబడి ఉంటే తర్వాత ఫలితాన్ని ప్రేక్షకులే అందిస్తారు' అని పృథ్వీరాజ్ సుకుమారన్ తెలిపాడు.




# లవ్‌యాపా అంటూ వస్తోన్న ఖుషీ కపూర్

'లవ్‌యాపా' అంటూ యూత్‌ఫుల్ లవ్‌స్టోరీతో పలకరించనున్నారు ఖుషీ కపూర్. ఆమె ప్రధానపాత్రలో నటించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న విడుదల కానుంది. తాజాగా ఈ చిత్రబృందానికి విషెస్ చెప్పిన జాన్వీకపూర్ తన చెల్లి ఖుషీని చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. 'ఎంత కష్టమైనప్పటికీ నీకు నచ్చిన దాన్ని చాలా నిజాయితీగా, శ్రద్ధగా చేస్తున్నందుకు నిన్ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది ఖుషీ. వినోదం, హాస్యంతో పాటు ఎమోషనల్ సన్నివేశాలతో కూడిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రం 7 నుంచి అన్ని థియేటర్‌లలో సందడి చేస్తుంది. నేను ఈ సినిమా చూసి కచ్చితంగా భావోద్వేగానికి గురవుతాను. ఎందుకంటే ఎమోషనల్ సీన్స్‌లలో నా ఖుషీ ఏడవడం బిగ్‌స్క్రీన్‌పై చూసినప్పుడు తట్టుకోలేను' అని రాసుకొచ్చారు. 'లవ్‌యాపా' స్పెషల్ టీ షర్ట్ వేసుకున్న జాన్వీ.. తన సినిమాల విడుదల తేదీలలో ఖుషీని కూడా తన ఫొటో ఉన్న టీ షర్ట్ ధరించాలని కోరారు. 2023లో 'ది ఆర్చిస్'తో హీరోయిన్‌గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు ఖుషీ కపూర్ . ఆ చిత్రంతో ప్రశంసలు అందుకున్నారు. ఇప్పుడు 'లవ్‌యాపా' అంటూ పలకరించేందుకు సిద్ధమయ్యారు. ప్రదీప్ రంగనాథన్ స్వీయ దర్శకత్వంలో తమిళంలో సూపర్‌హిట్ అందుకున్న చిత్రం 'లవ్ టుడే' . నేటితరం యువతీ యువకుల ప్రేమకథతో దీనిని రూపొందించారు. ఇప్పుడిదే చిత్రానికి రీమేక్‌గా 'లవ్‌యాపా' సిద్ధమైంది. అద్వైత్ చందన్ దర్శకత్వం వహించారు. ప్రదీప్ రంగనాథన్ నిర్మాతగా వ్యవహరించారు.

# అందరూ దయతో ఉండండి

## రష్మిక ఇంట్రెస్టింగ్ పోస్ట్



ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక తాజాగా పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. తన సినిమా విశేషాలు పంచుకునే ఆమె తాజాగా దయగా ఉండండి అంటూ పోస్ట్ పెట్టారు. 'ఈ రోజుల్లో అందరిలో దయ తగ్గిపోతోంది. నేను మాత్రం అందరినీ ఒకేలా చూస్తాను. మీరంతా కూడా అలానే ఉండండి. ఒకరిపై ఒకరు దయతో ఉండండి' అని రాసుకొచ్చారు. తాను ధరించిన టీ షర్ట్ మీద కూడా దయ అనే రాసి ఉంది. దీంతో ఈ పోస్ట్‌పై నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. తాజాగా రష్మిక, విజయ్ దేవరకొండ జిమ్‌లో కలిసి కనిపించిన వీడియో వైరలైన విషయం తెలిసిందే. అయితే, జిమ్‌లో నుంచి బయటకు వచ్చిన విజయ్ కారులో కూర్చోగా.. రష్మిక కాలికి ఉన్న గాయం కారణంగా ఇబ్బందిపడుతూ కారు ఎక్కారు. ఈ వీడియోపై కొందరు విజయ్‌ను విమర్శిస్తున్నారు. రష్మికకు సాయం చేయొచ్చు కదా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్మిక పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం రష్మిక నటించిన ఛావా విడుదలకు సిద్ధమైంది. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవితాధారంగా రూపొందుతున్న చిత్రమే 'ఛావా'. శంభాజీ మహరాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య పాత్రలో రష్మిక నటించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు సల్మాన్ ఖాన్ సరసన 'సికందర్'లో నటిస్తున్నారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఇది రానుంది. అలాగే వీటితో పాటు 'థామ', 'కుబేర', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'రెయిన్ బో' చిత్రాలతోనూ రష్మిక బిజీగా ఉన్నారు.

# సాయిపల్లవి న్యాయం చేయగలదనే నమ్మకం

## అందుకే తండేల్‌లో ఎంపిక చేశా: అల్లు అరవింద్




తాజాగా ఓ ఇంటర్వ్యూలో అల్లు అరవింద్ మాట్లాడుతూ..'ఈ చిత్రంలో సాయి పల్లవి ఎంపిక నా నిర్ణయమే. ఇది కమర్షియల్ నిర్ణయమని చెప్పాలి. ఈ పాత్ర కోసం నేను ముంబయి వెళ్లి ఎవరినీ తీసుకురాలేదు. ముంబయి నుంచి వచ్చిన వైట్ స్కిన్ అమ్మాయిలు ఈ పాత్రకు జీవం తీసుకు రాలేరనిపించింది. ఇది ఎన్నో భావోద్వేగాలతో కూడిన పాత్ర. ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతుంది. ఇలాంటి గొప్ప పాత్రను నిజాయతీగా చేయాలి. సాయిపల్లవి అయితే వందశాతం న్యాయం చేయగలదని నాకు అనిపించింది. ఆమె అసాధారణమైన నటి. అందుకే ఆమెను ఎంపిక చేశాం. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజులు బెడ్ రెస్ట్ అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు' అని అన్నారు. కాగా, ఇప్పడు ఆమె పూర్తిగా కోలుకొని తండేల్ ప్రమోషన్స్ లో జోరుగా పాల్గొంటున్నారు.

# పాఠశాలలు బలోపేతం అయ్యేలా ప్రతిపాదనలు ఉండాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, ప్రతినిధి ఫిబ్రవరి 06(రిపబ్లిక్ న్యూస్):** పాఠశాలలు బలోపేతం అయ్యేలా ప్రతిపాదనలు ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.. గురువారం పాఠశాలల బలోపేతం - రీస్ట్రక్చరింగ్ అంశం పై కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం, కర్నూలు నియోజకవర్గ స్పెషల్ అధికారులతో, డిప్యూటీ విద్యాశాఖాధికారులతో, మండల విద్యాశాఖాధికారులతో కలెక్టర్ కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మండల విద్యా శాఖాధికారులతో మాట్లాడుతూ విద్యా శాఖ రూపొందించిన గైడ్లైన్స్ ప్రకారం పాఠశాల విద్యా వ్యవస్థ బలోపేతం అయ్యేలా ప్రతిపాదనలను రూపొందించాలని సూచించారు..ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం, కర్నూలు నియోజకవర్గాలకు సంబంధించిన క్లస్టర్ల వారీగా పాఠశాలలు, విద్యార్థుల వివరాలను మండల విద్యా శాఖాధికారులను అడిగి తెలుసుకున్నారు..సమావేశంలో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, డిఈఓ శామ్యూల్ పాల్, డిఆర్డిఎ పిడి నాగశివలీల, డి పి ఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి ఇంటా ప్రగతి లక్ష్యంగా జీరో పావర్టీ పి-4 పాలసీ అమలు

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్







**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 6 : (రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇంటినీ ప్రగతి పథంలో నడిపించి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జీరో పావర్టీ పి-4 పాలసీని అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండిఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లాకలెక్టర్ లతో జీరో పావర్టీ, ఎం ఎస్ ఎం ఈ సర్వే, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు అంశం పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు..రాష్ట్రంలో జీరో పావర్టీని సాధించే దిశగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించ తలపెట్టిన పి-4 (పబ్లిక్ పీపుల్ ప్రయివేట్ పార్ట్నర్ షిప్) పాలసీ అమలు పై తీసుకోవాల్సిన చర్యలపై సీ ఎస్ వివరించారు..ఇందులో భాగంగా ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి పబ్లిక్ కన్సల్టేషన్ సర్వే ను నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు.. అలాగే స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 లో భాగంగా నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ ను తయారుచేయాలని సీ ఎస్ ఆదేశించారు.. ఇందుకోసం నియోజక వర్గానికి ఒక నోడల్ అధికారిని నియమించాలని సూచించారు.. కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు భూమిని గుర్తించాలని, ఎమ్ ఎస్ ఎం ఇ సర్వే ను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని సి.ఎస్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జీరో పావర్టీ %గా%4 పాలసీ అమలులో భాగంగా పబ్లిక్ కన్సల్టేషన్ సర్వే నిర్వహణకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.. అన్ని వర్గాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు..అలాగే నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉగాది నుండి రాష్ట్రంలో పి-4 విధానం అమలుకు చర్యలు

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్**

**ఎంఎస్ఎంఈ సర్వే ప్రక్రియ పూర్తి చేయండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 06, రిపబ్లిక్ న్యూస్ :-** రాష్ట్రంలో వచ్చే ఉగాది నుండి పి-4 (పబ్లిక్-ప్రవేట్-పీపుల్స్-పార్టనర్ షిప్) విధానం అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. గురువారం అమరావతి నుండి పి-4 విధానంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి,డిఆర్ఓ రాము నాయక్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పి-4 విధానాన్నిఅమలు చేయనున్నట్టు తెలిపారు. ముఖ్యంగా సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న పది శాతం మంది పేదరికంలో అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నదే పి-4 విధానం ముఖ్య ఆశయమని ఆయన పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో విధి విధానాల రూపకల్పనకు ప్రజల నుండి సూచనలు,సలహాలు స్వీకరించండంతో పాటు దీనికోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్‌ను కూడా రూపొం దిస్తున్నట్లు చెప్పారు. ఇందుకుగాను ప్రతి నియోజకవర్గానికి జిల్లా స్థాయి అధికారిని నోడలు అధికారిగా నియమించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటుకు వెంటనే స్థలాలు గుర్తించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సున్నా పేదరికం- పి4 విధానం, నియోజకవర్గ అభివృద్ధి విజన్ ప్రణాళికల తయారీ కోసం నోడల్ అధికారులను నియమించాలని సిపిఓ ను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో ఎంఎస్ఎంఈ సర్వే ప్రక్రియ అధిక స్థాయిలో పెండింగ్ ఉందని మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీఓలు సర్వేని వేగవంతం చేయాలన్నారు. ప్రగతి కనపరచని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంఎస్ఎంఈకి సంబంధించి 650 మంది ఇంకా లాగిన్ కాలేదని సంబంధిత సిబ్బందికి కూడా షోకాజ్ నోటీసులను జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంప్లాయిస్ హౌస్ హోల్డ్ డేటా పూర్తి చేయడంలో వెనుకబడిన సిబ్బందిని వెంటనే నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కంప్రెస్డ్ బయోగ్యాస్ (సిబిజి) ప్లాంట్ల ఏర్పాటు కోసం భూములను గుర్తించాలని ఆర్డీఓలను సూచించారు. ఈ సమావేశంలో సిపిఓ వేణుగోపాల్, డీఈవో జనార్దన్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిఎల్డిఓ శివారెడ్డి, డిపిఓ జమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక గ్రంథాలయమునకు వేద గ్రంథములవితరణ



**నంద్యాల ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్) :** స్థానిక నంద్యాల పట్టణ వాసి బైర్మల్ స్ట్రీట్ లోగల మూన్ అప్టికల్స్ షాపు ఓనర్ పి.వున్నూరు గారు శ్రీ పింగళి సూరన స్మారక శాఖా గ్రంథాలయం నంద్యాలనకు నాలుగు వేదగ్రంథములను అందజేశారు. ఈ సందర్భంగా పుస్తకధాత పి.వున్నూరు మాట్లాడుతూ ఈ దివ్యవేదవాణి గ్రంథాలను హైదరాబాద్ కు చెందిన వాచస్వతి డాక్టర్.మట్టి కృష్ణారెడ్డి అనువదించారని, వేదములు నాలుగు ఉంటాయి అని, అవి ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం అని మనకు తెలుసు. ఇదివరకు ఈ వేదాల గురించి మనం తెలుసుకోవాలని ఉంటే అవి మనకు అర్థమయ్యే భాషలో ఉండేవి కావు. వేదాలపై ఆసక్తి ఉన్న వారి కోసం ఈ వేదాలు అందరికీ అర్థమయ్యే భాషలో అందుబాటులో ఉంచాలనే ఆలోచనతో నాలుగు వేదాల్లోని మంత్రాలను తెలుగులోకి అనువదించిన గ్రంథాలను మన స్థానిక గ్రంథాలయంలో ఉంచితే నంద్యాల వాసులు, వేదాలపై మక్కువ కలవారు ఈ పుస్తకాలను ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నాను అని తెలిపారు. తదుపరి రికార్డ్ అసిస్టెంట్ ఆర్.ఈ.శ్రీధర్ మాట్లాడుతూ ఈ దివ్య వేద వాణి గ్రంథములు విలువ రూ 24000/- అని, ఈ విధంగా పుస్తకాలను గ్రంథాలయాలకు విరాల రూపంలో అందజేయడం చాలా సంతోషదాయకం అని , ఈ పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు వెంకటేష్, చంద్ర, హుస్సేన్, శ్రీనివాసులు, ఆదినారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా కర్నూలు బాలోత్సవం ప్రారంభం

## పిల్లల్లో నైపుణ్యాలను వెలికితీయాలి -పి.రంజిత్ బాషా,కలెక్టర్






కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 0 6 (రిపబ్లిక్ న్యూస్) పిల్లల పండగ 4వ కర్నూలు బాలోత్సవం గురువారం నగర శివార్లలోని మాంటిస్సోరి ఇండస్ పాఠశాల వేదికగా అట్టహాసంగా ప్రారంభమైంది.తొలుత జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా,బాలోత్సవం పతాకాన్ని బాలోత్సవం గౌరవాధ్యక్షులు,రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య ఎగురవేశారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కళ్యాణమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.కళ్యాణమ్మ వేదిక మీద కర్నూలు బాలోత్సవం అధ్యక్షులు బడే సాహెబ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సభలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల్లోని నైపుణ్యాలను వెలికితీయాలని సూచించారు. తాను కృష్ణా జిల్లా కలెక్టర్ గా ఉన్నప్పుడు అమరావతి బాలోత్సవంలో పాల్గొన్నట్లు గుర్తు చేశారు.ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఇతర కార్యక్రమాల్లోనూ పాల్గొనేలా ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు చూడాలన్నారు.తాను పాఠశాలల్లో మోనో యాక్షన్ లో ఇన్స్ట్రక్టర్ రంజిత్ డైలాగ్ చెప్పేవారని,అందుకే తన పేరు కూడా రంజిత్ గా మారిందని చెప్పారు.పిల్లలు వారిలోని నైపుణ్యం చూపడం వల్ల ఒక మంచి పేరు వస్తుందన్నారు. నైపుణ్యాలను వెలికితీయడం,పోటీ తత్వం పెంపొందించడానికి ఈ ఉత్సవాలు తోడ్పడతాయని తెలిపారు. సంస్కృతిని ముందు తరాలకు అందజేస్తే అది ఒక నాగరికతగా మారుతుందని, అందుకు ఇది ఒక వేదిక అవుతుందని అన్నారు.అకడమిక్ పోటీలు పిల్లల్లోని సృజనాత్మకతను బయటకు తీస్తాయని, పోటీతత్వం ఏర్పడుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు.డీఈఓ శామ్యూల్ పాల్ మాట్లాడుతూ ఇది పిల్లలకు ఒక పండగని,అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు మంచి వేదికని చెప్పారు. విద్యార్థులోని సృజనాత్మకతను బయటకు తీసేందుకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారని,అందుకు నిర్వహణ కమిటీకి ధన్యవాదాలు అని తెలిపారు. విద్యతో పాటు అన్నీ కలిసి ఉన్నపుడే విద్యార్థి సమగ్రంగా అభివృద్ధి చెందుతాడని తెలిపారు.పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని అనడానికి జిల్లా కలెక్టర్ ఒక ఉదాహరణ,ఆదర్శం అని చెప్పారు.క్రమశిక్షణ,పట్టుదలతో ముందుకు వెళ్లాలని,అవి బాల్యం నుంచే అలవర్చుకోవాలని తెలిపారు.బాలోత్సవ కమిటీ రాష్ట్ర నాయకులు రామరాజు మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనేందుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో 30పట్టణాల్లో బాలోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మార్కులకే పరిమితం కావడం,ఇతర రంగాల్లో ప్రావీణ్యం లేకపోవడం వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. పోటీల ద్వారా పిల్లల్లో మానసిక పెరుగుదల ఉంటుందన్నారు.పిల్లలను ఆడనివ్వాలని, పాడనివ్వాలని,వాటిని ప్రోత్సహించడానికి బాలోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రతి మండలంలోనూ బాలోత్సవాలు నిర్వహించేందుకు ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని కోరారు.బాలోత్సవం గౌరవాధ్యక్షులు జి.పుల్లయ్య మాట్లాడుతూ ఇలాంటి వేదికలను ఉపయోగించుకునే విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించేందుకు వీలుంటుందని చెప్పారు.గెలవడం కన్నా పాల్గొనడమే ఒక విజయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ అత్యున్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.మొదటి రోజు 22రకాల సాంస్కృతిక,అకడమిక్ పోటీలు నిర్వహించారు. కళ్యాణమ్మ వేదిక,గాదె సుబారెడ్డి వేదికల మీద శాస్త్రీయ నృత్యం,సాంప్రదాయ నృత్యం, వక్తృత్వ,వ్యాస రచన,చిత్రలేఖనం, గీతాలాపన పోటీలు నిర్వహించారు. మొత్తంగా 57పాఠశాలల నుండి రెండు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. శుక్రవారం కూడా బాలోత్సవం కొనసానుంది.జానపద నృత్యం,విచిత్ర వేషధారణ,ఏకపాత్రాభినయం,జానపద గీతాలాపన,కోలాటంపోటీలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం ముగింపు సభ నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు. బాలోత్సవం కమిటీ సభ్యులు ఎల్లాగౌడ్ వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్శిటీ డీన్ డాక్టర్ అక్తర్ భాను,ప్రయివేటు విద్యా సంస్థల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు పిబివి సుబ్బయ్య,కర్నూలు బాలోత్సవం కన్వీనర్ ధనుంజయ,ప్రధాన కార్యదర్శి జెఎన్ శేషయ్య,మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత రాజశేఖర్,సిఈఓ విల్సన్, ప్రిన్సిపల్ మీనాక్షి విల్సన్, ప్రయివేటు విద్యా సంస్థల సంఘం జిల్లా అధ్యక్షులు వాసుదేవయ్య,కార్యదర్శి శ్రీనివాస రెడ్డి,తహసీల్దార్ ఆంజనేయులు, ఎంఈఓ శ్రీనివాసులు,ప్లానింగ్ కన్వీనర్ కెంగార మోహన్,కమిటీ సభ్యులు కె.సురేష్ కుమార్,జంద్యాల రఘుబాబు, యుఆర్ఎ రవి కుమార్,ఎస్ఎం జయరాజు,టి.నరసింహ,నవీన్ పాటి, హేమంత్ కుమార్,రంగస్వామి, రమాదేవి,సుధీర్ రాజు,ఖజాహుస్సేన్, చంద్రమోహన్, మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com